@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త AP EDITION
తెలుగు డిజిటల్ దినపత్రిక
విజయవాడ
శనివారం 8 నవంబర్ 2025
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR| KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# పైలెట్ ప్రాజెక్టుగా అడవితల్లి బాట




- పల్లె పండగ 2.0పై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష
- గ్రామాల్లో నివశించే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుతో పాటు, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలనే లక్ష్యం
- పల్లె రోడ్ల సమాచారం అందరికీ తెలిసేలా జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్
- సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్



## వందేమాతరం మూలభావం అదే

- వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నాం
- 1937లో వందేమాతరం గేయంలో కొన్ని చరణాలను తొలగించారు
- ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుంది
- 'వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది
- భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది.
- 'వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం.
- వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం

## ఏపీలో రూ.లక్ష కోట్లకుపైగా పెట్టుబడులకు
# ఎస్ఐపీబీ ఆమోదం



- రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతాం
- మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తాం
- పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తాం
- రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు
- ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు
- ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు

**అమరావతి**

ఏపీలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడులు ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 85,870 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం 12వ ఎస్ఐపీబీ సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతామని తెలిపారు. మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తామన్నారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి - మిగతా3లో



## పైలట్‌ను నిందించొద్దు

- విమాన ప్రమాదంపై తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆందోళన
- ప్రాథమిక నివేదికలో పైలట్ వైపు నుండి ఎటువంటి తప్పు లేదు
- ఇటువంటి తప్పుడు నివేదికలు రూపొందించకూడదు
- సుప్రీంకోర్టు

## మహిళా క్రికెటర్ శ్రీచరణిరెడ్డికి
# రూ. 2.50 కోట్ల నజరానా




- గ్రూప్ 1 ఉద్యోగం, 1000 చ.గ. స్థలం ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడి
- మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి
- పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి**

మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, - మిగతా3లో

## మన జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు నిండాయి




వందేమాతరం జాతీయ గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న రచించారు. ఆయన నవల 'ఆనందమఠ్ 'లో మొదటి సారిగా ఈ గేయం వెలుగు చూసింది. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించి ప్రజలలో దేశభక్తిని రగిలించి అద్భుత గేయంగా నిలిచింది. 2025 నవంబర్ 07 నాటికి వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది...



## ట్రంప్ భారత పర్యటనపై సమాచారం లేదు

- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్
- రహస్య, చట్టవిరుద్ధమైన అణు కార్యకలాపాలు పాకిస్తాన్ చరిత్రలోనే ఓ భాగం
- స్మగ్లింగ్, ఎగుమతి, ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు తెలిశాయి

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. బాబు సర్కార్ దిగిరావాల్సిందే

- వైఎస్ జగన్ అభిప్రాయంతో ప్రజలు ఏకీభవిస్తున్నారు
- పార్టీ అనుబంధ విభాగాలు కూడా ఇందులో తమ వంతుగా వివిధ వర్గాల ప్రజలను కలిసి ప్రజా స్పందనను సంతకాల రూపంలో విస్తృతంగా నమోదు చేస్తున్నారు
- వచ్చే వారంలో కోటి సంతకాల సేకరణపై రివ్యూ చేద్దాం
- ప్రభుత్వం దిగివచ్చే వరకూ మన పోరాటం ఆగదు
- మనతో కలిసివచ్చే పార్టీలను ఆహ్వానిద్దాం



**తాడేపల్లి**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేయాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ - మిగతా3లో



## షుగర్ ఉన్నోళ్లకు నో వీసా!

- ట్రంప్ సంచలన ప్రకటన
- షుగర్, ఒబెసిటీ ఉన్నవాళ్లకు యూఎస్ వీసా ఇవ్వలేమని స్పష్టం
- ఈ నిబంధనలు వెంటనే అమలు చేయాలని ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు ట్రంప్ యంత్రాంగం ఆదేశాలు జారీ

# పైలట్‌ను నిందించొద్దు



**న్యూఢిల్లీ:** గత జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన కేసులో కేంద్ర ప్రభుత్వానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీసీసీఏ)కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ప్రమాదంపై న్యాయ విచారణ కోరుతూ ఎయిర్ ఇండియా పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌కు స్పందిస్తూ, సుప్రీం కోర్టు ఈ నోటీసు జారీ చేసింది. పైలట్ తండ్రి.. ఈ ఘటనకు సరైన కారణాన్ని గుర్తించేందుకు, జవాబుదారీతనం నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తును కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి , జె సూర్యకాంత్‌లతో కూడిన ధర్మాసనం.. విమాన ప్రమాదంపై తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషాద సంఘటనకు పైలట్‌ను బాధ్యుడిని చేస్తూ, నిందించకూడదని ధర్మాసనం పేర్కొంది. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి బాధ్యుడంటూ పైలట్‌ను నిందించకూడదు. ఇది ఒక విషాద ఘటన. ప్రాథమిక నివేదికలో పైలట్ వైపు నుండి ఎటువంటి తప్పు లేదని తేలింది. ఇటువంటి తప్పుడు నివేదికలు రూపొందించకూడదు. ఇటువంటి ఘటనలపై పరిశోధించేందుకు నిర్ధిష్ట నిబంధనలున్నాయని జస్టిస్ బాగ్చి అన్నారు. దివంగత పైలట్ తండ్రి, పిటిషనర్ వ్యక్తం చేసిన బాధను, న్యాయమైన దర్యాప్తు ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నట్లు ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ మాట్లాడుతూ, 'నియమం 11 అనేది ప్రమాదాలకు సంబంధించినది. నిబంధన తొమ్మిది ప్రకారం ప్రాథమిక దర్యాప్తు మాత్రమే నిర్వహించారు. మేము స్వతంత్ర దర్యాప్తును కోరుతున్నాం. ఈ విమాన ప్రమాదంపై అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు జరిగేలా చూడాలని' కోర్టును కోరారు. 2025, జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు సహా మొత్తం 265 మంది మృతి చెందారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఈ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో కన్నుమూశారు.

# ట్రంప్ భారత పర్యటనపై సమాచారం లేదు



పాకిస్తాన్, అమెరికా తదితర దేశాలతో భారతదేశ సంబంధాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. అణు పరీక్షలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఈ విషయం భారత్‌కు పూర్తిగా తెలుసునని.. రహస్య, చట్టవిరుద్ధమైన అణు కార్యకలాపాలు పాకిస్తాన్ చరిత్రలోనే ఓ భాగమని ఆయన విమర్శించారు. స్మగ్లింగ్, ఎగుమతి, ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు తెలిశాయని.. ఎప్పటికప్పుడు పాక్ అణు కార్యక్రమాల గురించి అంతర్జాతీయ సమాజానికి చెబుతూనే ఉన్నామన్నా రు. పాక్ అణుపరీక్షలపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను గమనిస్తూనే ఉన్నామన్నారు. ట్రంప్ భారత పర్యటన గురించి చేసిన ప్రకటనపై ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'ట్రంప్ భారత పర్యటనపై తాను ఏమీ స్పందించలేనని.. ఎందుకంటే చెప్పేందుకు తన వద్ద ఏమీ లేదన్నారు. భారత్‌లో ట్రంప్ పర్యటనపై మా వద్ద సమాచారం ఏదీ లేదన్నారు. వైట్‌హౌస్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ట్రంప్ ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు బాగా జరుగుతున్నాయని.. త్వరలోనే భారత్‌లో పర్యటించనున్నట్లుగా వ్యాఖ్యానించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించిందని.. మోదీ తన స్నేహితుడని.. ఇద్దరం మాట్లాడుకుంటున్నామన్నారు. తనను భారత్‌లో పర్యటించాలని మోదీ ఆహ్వానించినట్లుగా తెలిపారు. త్వరలోనే తేదీని నిర్ణయిస్తామని.. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తాను భారత్‌కు వెళ్తానని చెప్పుకొచ్చారు. ఇటీవల ట్రంప్ సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో రష్యా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్తాన్ వంటి దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని.. అమెరికా మాత్రమే పరీక్షలను నిలిపివేసిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇతర దేశాలు అణు పరీక్షలు చేస్తున్న సమయంలో.. మనం కూడా అదే పని చేయాలన్నారు. ఇండో-పసిఫిక్ క్వాడ్ కీలకమైందని ప్రభుత్వం తెలిపింది. జపాన్, ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్స్, భారత్‌తో కూడిన వ్యూహాత్మక సంస్థ అయిన క్వాడ్ గురించి అడిగిన ప్రశ్నకు రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. క్వాడ్ భాగస్వామ్య దేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సంబంధించిన క్లిష్టమైన అంశాలపై చర్చించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా భావిస్తున్నారన్నారు. క్వాడ్ నిరంతరం అభివృద్ధి చెందుతోందని.. అక్టోబర్ 29-30 తేదీల్లో ముంబయిలో జరిగిన క్వాడ్ పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇండియా మారిటైమ్ వీక్ ఒక ముఖ్యమైన కార్యక్రమన్నారు. ఈ సందర్భంగా ఆఫ్ఘనిస్తాన్‌కు సంబంధించిన సమస్యలపై స్పందించారు. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి భారత్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య అభివృద్ధి, సహకారం చర్చించామన్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, ఆఫ్ఘన్ కౌంటర్‌లో ఫోన్‌లో మాట్లాడార న్నారు. రాయబార కార్యాలయం, కార్యకలాపాలు, కాబూల్ లోని మా సాంకేతిక మిషన్‌ను రాయబార కార్యాలయానికి అప్‌గ్రేడ్ చేయడం విషయానికొస్తే, పరిస్థితిని వివరంగా చర్చించాల న్నారు. విస్తరణకు సంబంధించిన అన్ని అంశాలు పరిశీలన లోనే ఉన్నాయని.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.

# దిల్లీ ఏటీసీలో వైఫల్యం.. సైబర్ దాడే కారణమా?



దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండు, మూడు రోజులుగా సాంకేతిక సమస్యతో వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సమస్యే దీనికి కారణంగా భావిస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ.. సైబర్ దాడే దీనికి కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలోకి మాల్‌వేర్‌ను చొరబాటు వల్లే ఈ సమస్య తలెత్తిందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ డేటాకు అనుసంధానంగా ఉండే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా పేర్కొంది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. దిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది.

**మాల్‌వేర్ చొరబాటు..?**

ఈ సాంకేతిక సమస్య కారణంగా విమానాల రాకపోకల అప్‌డేట్‌లను ఏటీసీ ఆటోమేటిక్‌గా పొందలేకపోతున్నట్లు తెలిసింది. దీంతో ఏటీసీ ఆటోమేషన్ వ్యవస్థలో వైఫల్యం చోటుచేసుకుందా? అన్న కోణంలో సంబంధిత విభాగాలు దర్యాప్తు మొదలుపెట్టాయి. మాల్‌వేర్ చొరబాటును సాఫ్ట్‌వేర్ సాయంతో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. సిస్టమ్‌లో కొన్ని కీలక అప్‌డేట్‌లు లేవని, ఎప్పటికప్పుడు బ్యాకప్ వ్యవస్థ కూడా కనిపించలేదని గుర్తించినట్లు సమాచారం. అయితే, ఇవన్నీ ప్రాథమిక అంచనాలేనని, పూర్తి కారణాలను విశ్లేషిస్తున్నట్లు సంబంధిత అధికారులు చెప్పినట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఈ సైబర్‌దాడి జరిగినట్లు వస్తున్న వాదనను ప్రభుత్వవర్గాలు తోసిపుచ్చినట్లు తెలుస్తోంది.

**300 విమానాలపై ఎఫెక్ట్..**

దిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. ఇక్కడ నుంచి నిత్యం దాదాపు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తాయి. కొన్ని రోజులుగా ఇక్కడి విమాన ప్రయాణాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. విమాన నావిగేషన్ వ్యవస్థపై ప్రభావితం చూపే జీపీఎస్ స్పూఫింగ్ ఇందుకు కారణనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఊహించని విధంగా ఎయిర్ ట్రాఫిక్ పెరగడంతో అనేక విమానాలను దారి మళ్లించాల్సి వస్తోంది. శుక్రవారం ఒక్కరోజే 300లకుపైగా దేశీయ, అంతర్జాతీయ సర్వీసులపై ప్రభావం పడింది.

**ఏమిటీ జీపీఎస్ స్పూఫింగ్?**

నావిగేషన్ వ్యవస్థను ప్రభావితం చేసి నకిలీ జీపీఎస్ ద్వారా విమానాలను దారి మళ్లించే ప్రక్రియను జీపీఎస్ సిగ్నల్ స్పూఫింగ్‌గా వ్యవహరిస్తారు. నిజమైన శాటిలైట్ సిగ్నల్స్‌ను అడ్డుకొని ఆ స్థానంలో నకిలీ సంకేతాలను పంపి జీపీఎస్ రిసీవర్‌ను తప్పుదోవ పట్టిస్తాయి. ఫలితంగా.. ప్రస్తుతమున్న ప్రదేశం, సమయాన్ని తప్పుగా చూపించేలా చేస్తాయి. పౌర విమానాలే లక్ష్యంగా అంతర్జాతీయ రూట్‌లలో ఇటీవల ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘటనలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ మన దేశంలోనూ ఇవి ప్రభావం చూపడం ఆందోళన కలిగించే విషయం.

## వందేమాతరం మూలభావం అదే



**న్యూ ఢిల్లీ :** వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం, దేశమాత ఆరాధన, సాధన అని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. వందేమాతరం.. మనల్ని పురాణ ఇతి హాసాల్లోకి తీసుకెళ్తుందని, భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందని జోష్యం చెప్పారు. వందేమాతరం సామూహిక గీతాలాపన అద్భుత అనుభవమని, ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని తెలిపారు. నేటితో 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో ఇందిరాగాంధీ స్టేడియంలో వందేమాతరం స్మారకోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. "వందేమాతరం" 150వ స్మారకోత్సవం, సామూహిక గీతాలాపనలో కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి షెకావత్, ఢిల్లీ సిఎం రేఖాగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో పిఎం మోడీ ప్రసంగించారు. ఏడాది పొడువునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని, వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు జరుపుకుంటున్నామని తెలియజేశారు. వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయని, వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశామని అన్నారు. ప్రతి గీతానికి ఒక మూల భావం, సందేశం ఉంటుందని, వందేమాతరం మూల భావం, సంకల్పం భారత్ అని మోడీ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిలదొక్కుకునే ప్రేరణగా నిలిచిందని, పూర్వీకులు భారత్ ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారని ప్రశంసించారు. భారత్ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని అమరత్వం పొందిందని, బంకించంద్ర ఆనంద మఠ్ ఉపన్యాసం మాత్రమే కాదని ఠాగూర్ చెప్పారని గుర్తు చేశారు. ఆనంద మఠ్ ఉపన్యాసం..భారత్ స్వప్నం అని ఠాగూర్ చెప్పారని, ఆనందమఠ్ లో వందేమాతరం ప్రసంగం.. బంకించంద్ర భావాలు నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ఆంగ్లేయుల పాలనలోనూ వందేమాతరం గీతం బందీగా లేదని, బానిసత్వపు రోజుల్లోనూ వందేమాతరం గీతం అమరత్వం పొందిందని హర్షం వ్యక్తం చేశారు. వందేమాతరం గీతాలాపన కోట్లమంది భారతీయుల్లో కొత్త శక్తిని రేకెత్తిస్తోందని, సాధించలేని సంకల్పం లేదని, మన భారతీయులు సాధించలేని లక్ష్యం లేదని మోడీ స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతి భారతీయుడి తమ మనోభావాలను ఆ గేయం ద్వార వ్యక్తపరిచారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు. జాతి నిర్మాణం కోసం రూపొందించిన ఈ మహామంత్రం పట్ల ఎందుకు అన్యాయం జరిగిందో ఈ తరం యువత తెలుసుకోవాలన్నారు. ఇలాంటి విచ్ఛిన్నకర మైండ్‌సెట్ దేశానికి ఇప్పటికీ సవాలే అన్నారు. ఉగ్రవాదం పేరుతో శత్రవులు మన భద్రత, గౌరవంపై దాడి చేస్తే, అప్పుడు భారత్ ఎలా దుర్గ అవతారాన్ని ఎత్తిందో ప్రపంచ వీక్షించినట్లు పేర్కొన్నారు. వందేమాతర గీతం కొత్త స్ఫూర్తిని ఇస్తుందని, ఈ దేశాన్ని కొత్త శక్తితో నింపుతోందన్నారు. వందేమాతరం అంటే ఓ పదం, ఓ మంత్రం, ఓ శక్తి, ఓ కళ, ఓ పట్టుదల అని ఆయన అన్నారు. భారతమాత పట్ల ఇది భక్తికి నిదర్శనమన్నారు. మన చరిత్రను చాటుతూ.. మనకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. అనుకున్నది సాధించలేనిది ఏమీ లేదని, భారతీయులు దేన్నైనా సాధించగలరని, జ్ఞానం..విజ్ఞానం.. సాంకేతిక నిండిన దేశాన్నినిర్మించాలన్నారు.

## షుగర్ ఉన్నోళ్లకు నో వీసా!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వీసాల విషయంలో సంచనల ప్రకటన చేశారు. షుగర్, ఒబెసిటీ ఉన్నవాళ్లకు యూఎస్ వీసా ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈమేరకు కొత్త గైడ్‌లైన్స్ కూడా రిలీజ్ చేశారు. ఈ నిబంధనలు వెంటనే అమలు చేయాలని ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు ట్రంప్ యంత్రాంగం ఆదేశాలు జారీ చేసినట్లు.. అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. అమెరికా వీసా కోసం అప్లై చేసుకునే దరఖాస్తుదారుల ఆరోగ్య పరిస్థితిని.. ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలించేవారు. స్క్రీనింగ్ టెస్టుల ద్వారా టీబీ వంటి అంటువ్యాధులు ఉన్నాయా? లేదా?, అనే చెక్ చేసేవారు. ఇప్పుడు తాజాగా.. డయాబెటిస్, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే.. అలాంటి వారికి కూడా వీసా ఇచ్చే అవకాశం లేదు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని అమెరికాలోకి ఆహ్వానిస్తే.. భవిష్యత్తులో కొన్ని సమస్యలు తలెత్తుతాయని, ఆ సమస్యలు ప్రభుత్వ ఖజానాపై ప్రభావం చూపిస్తాయని భావిస్తున్నారు. కాబట్టి కొన్ని వ్యాధులున్న దరఖాస్తుదారులు అమెరికాలోకి రానివ్వకపోతే సమస్యలకు చెక్ పెట్టినట్లే అవవుతుంది. ఇలాంటివన్నీ ఆలోచించే.. డయాబెటిస్, ఊబకాయం ఉండే వారికి అమెరికా వీసా ఇవ్వకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. షుగర్, ఒబెసిటీ వంటి వ్యాధులకు దీర్ఘకాలిక చికిత్స అవసరమవుతుంది. దీనికోసం లక్షల డాలర్లను ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది కుటుంబ సభ్యులపై ఎక్కువ ఆర్థిక భారం మోపుతోంది. దీనికి ప్రభుత్వం ఏమైనా సాయం అందించాలా?, లేకుంటే ప్రభుత్వం సహాయం లేకుండా.. కుటుంబ సభ్యులే సొంతంగా ఖర్చును భరించగలరా? అనే విషయం మీద స్పష్టత ఏర్పరచుకోవాలి. వలసదారుల వల్ల.. అమెరికాలో ఇబ్బందులు తలెత్తకూడదని ట్రంప్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటూ ఉంది. ఇప్పటి వరకు అనేక కారణాల వల్ల వీసాలను రిజెక్ట్ చేసిన సందర్భాలు చాలానే ఇన్నాయి. కానీ.. ఇప్పుడు మధుమేహం, ఊబకాయం ఉంటే కూడా అమెరికా వీసా పొందలేరు. దీన్నిబట్టి చూస్తే.. వీసాలను మరింత పరిమితం చేయడానికి ట్రంప్ కంకణం కట్టుకున్నట్లు అర్థమవుతోంది.

## శబరిమలలో ప్లాస్టిక్ షాంపూ, సబ్బులపై నిషేధం




**తిరువనంతపురం:** శబరిమలలో ప్లాస్టిక్ , షాంపూ సాచెట్లను విక్రయించడంతో ఉపయోగించడాన్ని హైకోర్టు నిషేధించింది. పంబ నదితో సహా పంబ నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్న తీవ్రమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డివిజన్ బెంచ్ ఈ చర్య తీసుకుంది. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డును హైకోర్టు దేవస్వం బెంచ్ ఆదేశించింది. షాంపూ సాచెట్లతో పాటు , పంబ , సన్నిధానం మరియు ఎరుమేలిలలో రసాయన కుంకుమ అమ్మకాలను కూడా నిషేధించారు. ఈ ఉత్పత్తులు పర్యావరణానికి హానికరం అనే కారణంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. మండల - మకరవిళక్కు సీజన్ 16 వ తేదీ నుండి ప్రారంభం కానుంది. అప్పట్నుంచి హైకోర్టు ఆదేశాలు అమల్లోకి రానున్నాయి. ఘన వ్యర్థాలను పారవేయకుండా నిరోధించడానికి కఠినమైన తనిఖీలు నిర్వహించాలని ఎరుమేలి గ్రామ పంచాయతీని సైతం కోర్టు ఆదేశించింది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ..

# బాబు సర్కార్ దిగిరావాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గాల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రచ్చబండ కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. ఈ నెల 12న అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే ర్యాలీలను విజయవంతం చేయాలన్నారు. కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని ముందుకు పోవాలని.. పార్టీ కమిటీలు, డేటా డిజిటలైజేషన్‌పై ప్రతి ఒక్కరూ సీరియస్‌గా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

"పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి అంతా పకడ్బందీగా సిద్ధమవ్వాలి. ప్రజలకు మరింత చేరువయ్యేలా గొంతెత్తి నినదించాలి. ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి" అని సజ్జల పేర్కొన్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకా ఏమన్నారంటే..

"మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గాల్లో ఈ నెల 12న ర్యాలీలు జరుగుతాయి. ఇందుకు రాష్ట్ర స్థాయిలో పోస్టర్ రిలీజ్ కార్యక్రమం జరిగింది. దీనిపై రేపు అన్ని జిల్లాలలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎల్లుండి నియోజకవర్గ కేంద్రాల్లో అసెంబ్లీ ఇంఛార్జ్‌లు, ఆ తర్వాత మండల స్థాయిలో పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు నిర్వహించాలి.



పోస్టర్ రిలీజ్ తర్వాత ప్రెస్ మీట్‌లు నిర్వహించి మీడియాకు మన ఉద్దేశాన్ని వివరించాలి. కోటి సంతకాలు-రచ్చబండ కార్యక్రమంకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

వైఎస్ జగన్ అభిప్రాయంతో ప్రజలు ఏకీభవిస్తున్నారు. పార్టీ అనుబంధ విభాగాలు కూడా ఇందులో తమ వంతుగా వివిధ వర్గాల ప్రజలను కలిసి ప్రజా స్పందనను సంతకాల రూపంలో విస్తృతంగా నమోదు చేస్తున్నారు. వచ్చే వారంలో కోటి సంతకాల సేకరణపై రివ్యూ చేద్దాం. ప్రభుత్వం దిగివచ్చే వరకూ మన పోరాటం ఆగదు. మనతో కలిసివచ్చే పార్టీలను ఆహ్వానిద్దాం. వివిధ కుల సంఘాలు, సివిల్ సొసైటీలను భాగస్వామ్యం చేద్దాం. మరింత ఫోకస్డ్‌గా పనిచేద్దాం. ..పార్టీ కమిటీల ఏర్పాటు, డేటా డిజిటలైజేషన్‌పై కూడా నాయకులు సీరియస్‌గా దృష్టిపెట్టాలి. వైఎస్ జగన్ వీటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇంటెన్సివ్ డ్రైవ్ లాగా చేయాలి. మనం ముందుగా అనుకున్న డెడ్ లైన్‌కల్లా అన్ని స్థాయిలలో కమిటీల నియామకాలు పూర్తవ్వాలి. సెంట్రల్ ఆఫీస్ నుంచి ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం తక్షణమే ఫోకస్డ్‌గా పని చేయాలి. మండల, గ్రామ స్థాయి కమిటీలు నిర్ణీత టైంలైన్‌లోపు పూర్తి చేయాలి. డేటా ప్రొఫైలింగ్ అనేది పక్కాగా జరగాలి. అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్ ఇప్పటికే రూపొందించాం. పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళదాం. నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లతో సమన్వయం చేసుకోవాలి. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరిగే సమయంలో మనం జాగ్రత్తగా పరిశీలించాలి, అలెర్ట్‌గా ఉండాలి. అందుకు అవసరమైన బూత్ లెవల్ ఏజెంట్లను సిద్ధం చేసుకుందాం. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే నాటికి మనం అంతా పకడ్బందీగా సిద్ధమవ్వాలి. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మనం వారి తరుపున గొంతెత్తి నినదిస్తున్నాం. డిజిటల్ మీడియా వేదికగా మన వాణిని వినిపిద్దాం. ప్రతిఒక్కరూ మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి. కమిటీల నిర్మాణానికి అవసరమైన పరిశీలకులను అవసరమైతే తక్షణం నియమించాలి. కమిటీల ఏర్పాటు ఎంత ముఖ్యమో ఆ తర్వాత ఆ కమిటీలు అంతే ఉత్సాహంగా పనిచేయాలని వైఎస్ జగన్ సూచించారు" అని సజ్జల వివరించారు.

# లూలూ గ్రూప్ పై ప్రేమ ఎందుకో...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లూలూ గ్రూప్‌కు విశాఖపట్నం, విజయవాడలో ప్రధాన భూములు లీజ్‌పై అలాట్ చేయడం వెనుక భారీ సబ్సిడీలు, రివర్షన్ క్లాజ్‌లు లేకుండా లీజ్‌లు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇటీవలే అహ్మదాబాద్‌లో 519 కోట్ల రూపాయలకు 16 ఎకరాలు కొన్న లూలూ ఇంటర్నేషనల్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను 'సబ్సిడీ' రూపంలో తక్కువ రేట్‌లో తీసుకుంటూ, విలువైన ఆస్తులను కార్పొరేట్ లాభాలకు మార్చుకుంటోంది. అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా ప్రాంతంలో లూలూ గ్రూప్ 16.35 ఎకరాల ప్రధాన భూమిని 519.41 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ డీల్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో జరిగింది, ఇక్కడ లూలూ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెట్ రేట్‌లో పూర్తి చెల్లింపు చేసి, రికార్డు స్థాయి 31.16 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. ఈ భూమిపై మెగా మాల్ నిర్మాణం ప్రణాళికలో ఉంది, ఇది గుజరాత్‌లోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఊపునిస్తోంది. ఈ డీల్ ఏపీలో జరుగుతున్న అలాట్‌మెంట్‌లతో పోల్చితే పూర్తి భిన్నంగా ఉంది. అహ్మదాబాద్‌లో ప్రభుత్వ సబ్సిడీలు లేకుండా, పూర్తి మార్కెట్ విలువతో కొనుగోలు చేసిన లూలూ, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను తక్కువ రేట్‌లో లీజ్‌పై తీసుకుని, "సబ్సిడీ"లా మార్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 జులైలో జారీ చేసిన ఊ 137 ,,,, ఊ 45 ప్రకారం, విశాఖపట్నంలో 13.74 ఎకరాలు, విజయవాడలో 4.15 ఎకరాలు ఆర్టీసీ భూములను లూలూ గ్రూప్‌కు లీజ్‌పై అలాట్ చేసింది. విశాఖలో భూములు హార్బర్ పార్క్ సమీపంలో, బీచ్ వద్ద ఉన్న ప్రధాన ప్రదేశాల్లో ఉన్నాయి. విలువ సుమారు 2,000 కోట్ల రూపాయలు ఉంటుంది. ఆంధ్రా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2024-29 ప్రకారం, 65 సంవత్సరాల లీజ్ (మరో 33 సంవత్సరాలు పొడిగించుకోవచ్చు) ఇచ్చారు, కానీ రివర్షన్




క్లాజ్ (ప్రాజెక్ట్ ఫెయిల్ అయితే భూమి తిరిగి ప్రభుత్వానికి) లేకపోవడం, తక్కువ రేట్ లో ఇవ్వడం వంటి అంశాలు వివాదానికి కారణమయ్యాయి. విజయవాడలో మాల్ ప్రాజెక్టుకు 1,222 కోట్ల పెట్టుబడి ప్రకటించినప్పటికీ, భూమి అలాట్‌మెంట్‌లో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజలు, రైతు సంఘాలు నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు 10,000 ఉద్యోగాలు సృష్టిస్తాయని ప్రభుత్వం చెప్పినా ఆ ఉద్యోగాలు ఎవరికిస్తారన్నదానిపైనా విమర్శలు ఉన్నాయి. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు ఈ ల్యాండ్ అలాట్‌మెంట్ ను వ్యతిరేకిస్తున్నాయి. విజయవాడ భూమిని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్లు ఊ 137ను వ్యతిరేకిస్తూ, భూములు మాల్‌లకు మార్చడం వల్ల పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ బలహీనపడుతుందని హెచ్చరించాయి. సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు విజగ్‌లో 14 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను ఉచితంగా ఇవ్వడాన్ని "ప్రభుత్వ అనైతికత"గా అభివర్ణించాయి. "లూలూ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇస్తాయి" అని ప్రభుత్వం వాదిస్తోంది. అహ్మదాబాద్‌లో మార్కెట్ రేట్‌లో పెట్టుబడి చేసిన లూలూ, ఏపీలో సబ్సిడీలతో భూములు తీసుకోవడం వల్ల "డబుల్ స్టాండర్డ్" ఆరోపణలు ఎదుర్కొంటోంది. వైసీపీ, సీపీఎలులు రద్దు డిమాండ్ చేస్తుంటే,టీడీపీ ప్రభుత్వం "ఉద్యోగాలు, పెట్టుబడి"ని హైలైట్ చేస్తోంది. పరిశ్రమలకు అంటే సరే..కానీ మాల్స్ కు కూడా భూమిని ఎందుకు సబ్సిడీకి ఇవ్వాలన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పుడు బడా కంపెనీలు విశాఖకు వస్తున్నందున.. ఆ భూమిని వేలం వేస్తే.. కంపెనీలు కొనుగోలు చేసి పెద్ద మాల్స్ నిర్మిస్తాయని అంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటికి సమాధానం చెప్పకపోతే.. లూలుతో కుమ్మక్కయ్యారని ప్రజలు అనుకునే అవకాశం ఉంది.

# అంతర్జాతీయ ఈవెంట్లతో మెరిసిపోనున్న విశాఖ

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ ఇప్పుడు అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతోంది. విశాఖ నగరం పలు కీలక అంశాలకు వేదికగా నిలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న పలు వేడుకలకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. దేశ విదేశాల నుంచి అంతర్జాతీయ ప్రముఖులు విశాఖ వస్తున్నారు. అందుకే నిఘా పెంచారు. పటిష్టమైన భద్రత వ్యవస్థను నెలకొల్పుతున్నారు. అదే సమయంలో వచ్చే అతిథులు మంత్ర ముగ్ధులయ్యేలా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సిటీ బ్యూటీఫికేషన్ తో పాటుగా సరికొత్తగా నగరంలోని ప్రముఖ కూడళ్లను తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విభాగాలన్నీ పూర్తి స్థాయిలో పనులు చేయిస్తున్నాయి. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా కవన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో పెట్టుబడుదారుల సదస్సు జరగబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో జరగనున్న ఈ సదస్సు దేశంలోని ప్రముఖ వ్యాపార వేత్తలతో పాటుగా అంతర్జాతీయ స్థాయి వ్యాపార దిగ్గజాలు, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉంది. దాదాపుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా సమ్మట్ నిర్వహిస్తుండటంతో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు, నగర సుందరీకరణ పనలు చేపడుతున్నారు. నారా లోకేష్ స్వయంగా ఏర్పాట్లను చూసుకుంటున్నారు.భారత నావికాదళానికి అత్యంత కీలకమైన విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళం దేశ రక్షణకు సంబంధించిన ప్రతిష్టాత్మక వేడుకలను విశాఖలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2026 ఫిబ్రవరి 15



నుంచి 25 వరకు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) జరగనుంది. పలు ప్రపంచ దేశాలకు చెందిన నావికాదళాలు ఈ వేడుకలకు హాజరై తమ నౌకాదళ అస్త్రాలు, ఆయుధ సంపత్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శించబోతున్నాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరుకానున్నారు. అలాగే మన నౌకాదళానికి చెందిన ఐఎన్ ఎస్ విక్రాంత్ జలాంతర్గామి నుంచి ఆయుథ సంపత్తిని రాష్ట్రపతి పరిశీలిస్తారు.మిలాన్ పేరిట నౌకాదళానికి చెందిన మరో కీలక వేడుకకు కూడా విశాఖ ఆతిథ్యం ఇవ్వబోతోంది. పలు దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్టు గార్డులు మిలాన్ వేడుకలకు హాజరుకానున్నాయి. సాగర తీరంలో తమ విన్యాసాలను ఈ మిలాన్ లో భాగంగా ప్రదర్శించబోతున్నాయి. సిటీ పరేడ్ అత్యంత ఆకర్షణగా నిలబోతోంది. అలాగే భారత నావికాదళం ఆధ్వర్యంలో పలు దేశాలకు నేవీ అధిపతులు సదస్సు కూడా జరగనుంది. పలు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోవడం, పరస్పరం సమాచారం అందిపుచ్చుకోవడం, పకడ్బందీ భద్రతపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇలా అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సులకు విశాఖ వేదిక కావడంతో అంతర్జాతీయంగా పేరు మార్మోగనుంది.

## ఏపీలో రూ.లక్ష కోట్లకుపైగా పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలు

ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు

క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ - రూ.1,154 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు

ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్ఎల్పీ - రూ.550 కోట్లు - 1130 మందికి ఉద్యోగాలు

ఇండిచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్ - రూ.22,976 కోట్లు - 1241 మందికి ఉద్యోగాలు

ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ - రూ.150 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు

మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ - రూ.110 కోట్లు - 700 మందికి ఉద్యోగాలు

క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.115 కోట్లు - 2000 మందికి ఉద్యోగాలు

రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,172 కోట్లు - 9,681 మందికి ఉద్యోగాలు

విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,200 కోట్లు - 30 వేల మందికి ఉద్యోగాలు

ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.119 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు

సీల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1728 కోట్లు - 860 మందికి ఉద్యోగాలు

నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ - రూ.7,972 కోట్లు - 2,700 మందికి ఉద్యోగాలు

మైరా బే వ్యూ రిసార్ట్స్ - రూ.157 కోట్లు - 980 మందికి ఉద్యోగాలు

విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.51 కోట్లు - 750 మందికి ఉద్యోగాలు

సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1247 కోట్లు - 1,100 మందికి ఉద్యోగాలు

సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ - రూ.8570 కోట్లు - 1000 మందికి ఉద్యోగాలు

వాల్టన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1682 కోట్లు - 415 మందికి ఉద్యోగాలు

ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ - రూ.44,000 కోట్లు - 3000 మందికి ఉద్యోగాలు

వాసంగ్ ఎంటర్ ప్రైజెస్ - రూ.898 కోట్లు - 17,645 మందికి ఉద్యోగాలు

బిర్లా లిమిటెడ్ - రూ.240 కోట్లు - 588 మందికి ఉద్యోగాలు

సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - రూ.1,090 కోట్లు - 1250 మందికి ఉద్యోగాలు

భారత్ డైనమిక్స్ - రూ.489 కోట్లు - 500 మందికి ఉద్యోగాలు

డాజ్కో ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1234 కోట్లు - 1454 మందికి ఉద్యోగాలు

శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.12 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు

మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏపీలో రూ.5,942 కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సౌర యూనిట్‌ను ప్రారంభించబోతున్నట్లు మంత్రి నారాలోకేశ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 3,500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టు కోసం ఏపీఐఐసీ ద్వారా 269 ఎకరాలు కేటాయించామన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్ ప్రాజెక్టు ఏపీకి రానున్నట్లు చెప్పారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణిరెడ్డికి రూ. 2.50 కోట్ల నజరానా

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా అడవితల్లి బాట

**అమరావతి:** గ్రామాల్లో నివశించే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుతో పాటు, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పల్లె రోడ్ల సమాచారం అందరికీ తెలిసేలా జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాంకేతికత అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు అనుసంధానించడం ద్వారా మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఎలా ఉందనే వివరాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. అడవితల్లి బాటను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని, స్పష్టమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి పీఎం జన్‌మన్‌తో పాటు ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయని, రాష్ట్రంలోని 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలని, ఏదైనా సమస్య ఉంటే తక్షణం పరిష్కరించాలన్నారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పనులు ముందుకు తీసుకువెళు న్నట్లు తెలిపారు. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలన్నారు. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని పవన్ తెలిపారు.

## ఆ కమిటీలపై స్పెషల్ ఫోకస్

**అమరావతి:** టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల అధ్యక్షులు, కమిటీల ఎంపికపై ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. రేపు టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల అధ్యక్షులను, కమిటీలను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కమిటీలపై కసరత్తు పూర్తి చేశామని చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు రానున్నారు.




ఈ క్రమంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండనున్నారు సీఎం చంద్రబాబు. అలాగే, తిరువూరు టీడీపీ నేతల పంచాయితీపై క్రమశిక్షణ కమిటీ నివేదికని కూడా సీఎం చంద్రబాబు పరిశీలించే అవకాశం ఉంది. గత వారం పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వచ్చిన సమయంలో ఇక ప్రతివారం ఒక రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్టీ కార్యాలయంలోనే ఉంటానని స్పష్టం చేశారు. తనతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా వారంలో ఒకరోజు పార్టీ కార్యాలయంలోనే తెలుగు తమ్ముళ్లకి అందుబాటులో ఉంటారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఉన్నారు మంత్రి నారా లోకేష్.

# సంపాదకీయం

## ట్రంప్‌కు షాక్ ఇచ్చిన జోహ్రాన్ మమ్దాని

ప్రపంచ దేశాల్లో మార్పు తథ్యం అనిపిస్తున్నది. అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీయ పదవులు అధిరోహిస్తున్న నేపథ్యంలో ఇది మరింత బలపడుతోంది. ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ– అమెరికన్లు విజయాలు సాధించడం, అమెరికాలో 44 లక్షలకు పైగా ఉన్న భారతీయ వంశీయుల రాజకీయ ప్రభావం పెరుగుతున్నదనే సంకేతాలు ఇస్తోంది. అత్యంత ప్రధానంగా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికలలో జోహ్రాన్ మమ్దాని విజయం సాధించి నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 34 ఏళ్ల వయసులో, ఒక శతాబ్దం తరువాత న్యూయార్క్‌కు అత్యంత యువ మేయర్‌గా ఆయన నిలవనున్నారు. ఉగాండా భారతీయ మూలాల తల్లిదండ్రులకు జన్మించిన మమ్దాని, గృహ వసతి, వలసదారుల హక్కులు, ప్రజారవాణా వంటి అంశాలపై పనిచేసినందుకు సిద్ధపడుతున్నారు. ప్రపంచంలో ఏది తప్పుగా జరుగుతోంది? ఏ అన్యాయానికి పరిష్కారం అవసరం? ఏ కథ లోకానికి చెప్పడం లేదు?' అన్న అంశాలపై జోహ్రాన్ చర్చించారు. ఆ విశ్లేషణలను వింటూ పెరిగిన వాడు ఇప్పుడు ప్రపంచమంతా తన వైపు తిప్పుకునేంత ఎత్తు ఎదిగారు. అమెరికా గడ్డపై న్యూయార్క్ పట్టణ మేయర్‌గా తొలిసారి ఓ సోషలిస్టుగా ఎన్నికై తన పేరును చరిత్ర పుటల్లో లిఖించాడు. జోహ్రాన్ చిన్నవయస్సులోనే సమకాలీన అంశాలను విశ్లేషించే వారు. మతతత్వశక్తులపై నిరసనలు తెలియచేసారు. భారత్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు, గాజాలోని ముస్లింలపై దాడులను నిరసన వ్యక్తం చేసారు. జోహ్రాన్ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరానాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్దరూ భారతీయులే. మీరా బాలీవుడ్ చిత్రరంగంలో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రాలు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలని తెరకెక్కించారు. ఈ కుటుంబం జోహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డారు. బాల్యం నుండి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జోహ్రాన్ ఎన్నోసార్లు వివక్షని ఎదుర్కొన్నాడు. ఆ సందర్భాన్ని ఒకసారి ఆయన ఇలా చెప్పారు. 'నా స్నేహితుడు ఒకసారి నన్ను 'మీరు సనాతనవాదులు కారు' అని చెప్పాడు. జోహ్రాన్ బదులిస్తూ మేము బుద్ధిమంతులం, తెలివిపరులమని తెలియజేసారు. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇంట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని చెప్పాడు. ఎన్నో చేదు అనుభవాలు అతనికి ఎదురయ్యాయి. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జోహ్రాన్ గర్వంగా చెబుతారు. 'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జోహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మరోసారి తన తల్లి గురించి ఆయన ఇలా అన్నారు. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రాలు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం. సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాలపట్ల నా తల్లిదండ్రీ నిలబడడం నిజంగా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథలు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూడని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభిప్రాయం' అని చెబుతున్న జోహ్రాన్, తల్లిదండ్రుల సంరక్షణలో క్రియాశీలకమైన భావజాలంతో పెరిగారు. ప్రపంచంలో నెలకొన్న అసమానతలని చిన్నప్పటి నుండి అతను అవగతం చేసుకోవడం మొదలుపెట్టారు. జోహ్రాన్ మాటల్లో చెప్పాలంటే 'కళ', 'క్రియాశీలత' వేరు కాదని నేర్పించారు' అంటారు. భారతదేశం, ఇజ్రాయెల్, పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాలు కొంత వివాదాస్పదంగా మారాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మమ్దాని పాలన శైలి, స్థానిక సమస్యలపై ఆయన ప్రాధాన్యత, రాబోయే కాలంలో ప్రధానంగా గమనించబడనుంది. ఇదిలా ఉండగా, వర్జీనియా రాష్ట్రంలో ఘజాలా హష్మీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికై ఆ రాష్ట్రంలో తొలి ముస్లిం, దక్షిణాసియా మూలాల నాయకురాలిగా చరిత్ర సృష్టించారు. 61 ఏళ్ల డెమొక్రాట్ నాయకురాలు హష్మీ, 54%కు పైగా ఓట్లు సాధించారు. ఆమె తన లెజిస్లేచర్‌గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హక్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు. అలాగే, ఓహియో రాష్ట్రం సిన్సినాటి నగర మేయర్‌గా అఫ్తాబ్ ప్యూరవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన 2021లో తొలి ఆసియా మూలాల మేయర్‌గా ఎన్నికై, ఈసారి రిపబ్లికన్ ప్రత్యర్థిని ఓడించి రెండోసారి బాధ్యతలు కొనసాగిస్తున్నారు. ప్యూరవాల్ తల్లి టిబెటన్ శరణార్థి కాగా, తండ్రి పంజాబీ. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికన్ నగరాలు, రాష్ట్రాలలో భారతీయ మూలాల నాయకులు ఎదగడం, వలసదారుల కృషి, విద్య, సామాజిక సేవల రంగాలలో వారి బలమైన పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ నాయకుల ఎదుగుదల, అమెరికా రాజకీయ వ్యవస్థ పైనేకాక ప్రపంచ సమగ్రత వైపు సాగుతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నది. మమ్దాని న్యూయార్క్ నగర పాలనలో అడుగుపెడుతుండగా, హష్మీ వర్జీనియా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ప్యూరవాల్ తన రెండో పదవీకాలాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల పాలనా నిర్ణయాలు రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో మెరుగైన పౌరసమాజం మూలస్తంభాలైన సామాజిక సమగ్రత, సోషలిజం, ప్రజాస్వామ్యం వైపు ప్రపంచం కదలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్



అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం, ప్రతి సంవత్సరం నవంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతోంది. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపు కుంటాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఎక్స్–రే కనుగొన్న నవంబర్ 8 వ తేదీనే రేడియాలజీ దినోత్సవం జరపాలని 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. అలా రాంట్జెన్ ఎక్స్–రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుప బడుతోంది. సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగంమైన19 వ శతాబ్దంలో రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనే కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యాలుల అవధులలో గల ఎక్స్– కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెప్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొఫెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్–కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్–కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులలో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

# గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందాడు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఇతడు వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవాడు. ఇతనికి ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి. కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవాడు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివాడు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివాడు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశాడు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నాడు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వ విద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నాడు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించాడు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చాడు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించాడు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఇతడు ముఖ్య కారకుడు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించాడు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగాడు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నాడు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. ఇతడు తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించాడు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నాడు. ఇతడు జాతీయోద్యమం లో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర" లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించాడు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేశ్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్, ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%–44), విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా.ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశాడు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందాడు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యుస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించాడు.

## చిత్తశుద్ధి లేని రిజర్వేషన్ రాజకీయాలు

రాష్ట్రంలో మరోసారి బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఊపందుకుంటోంది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ తామే నిజాయితీగా బీసీ రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని రాజకీయ పార్టీలు పోటీపడుతుండగా బీసీ సంఘాలు కూడా తామే చిత్తశుద్ధితో పోరాడుతున్నట్లు ఢంకా బజాయిస్తున్నాయి. మరి వాస్తవానికి ఈ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సాధ్యమవుతుందా?రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారు ఇది సాధ్యం కాదని సమాధానమిస్తున్నారు అలాంటప్పుడు ఇంత తతంగం ఈ పార్టీలు ఎందుకు చేస్తున్నట్లు? రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య విభేదాలు ఎందుకు పెంచుతున్నట్లు? సామాజికంగా వివక్షకు గురవుతున్న, ఆర్థికంగా వెనుబాటుతనంలో ఉన్న ప్రజలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు భారత రాజ్యాంగం రిజర్వేషన్ల సౌకర్యం కల్పిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) తగినంత ప్రాతినిధ్యం లేని ఏ వెనుకబడిన తరగతి పౌరులకైనా రిజర్వేషన్లు అందించే అధికారం రాష్ట్రానికి ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు మతం ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. అయితే రిజర్వేషన్ల సౌకర్యాన్ని రాజకీయ పార్టీలు తమ ఓట్ల రాజకీయాల కోసం స్వార్థంతో ఉపయోగించుకుంటుండడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కోర్టు పలు సందర్భాలలో మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వకూడదని స్పష్టంగా చెబుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు పెంచుతూ ప్రజలలో రిజర్వేషన్‌పై లేనిపోని ఆశలు రేకెత్తించడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగ విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఆమోదించమని పార్టీలతో పాటు కుల సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం కరెక్టేనా? ఈ పార్టీలకు బీసీ రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ గెలిస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని వాగ్దానం చేసినా ఏ ఒక్క బీసీ కులసంఘం కూడా తమ పార్టీకి ఎందుకు మద్దతివ్వలేదనే బీజేపీ నాయకుల ప్రశ్నకు సమాధానం ఇస్తారా? కాంగ్రెస్ పార్టీ నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి అసలైన బీసీలకు న్యాయం చేస్తుందా.. బీసీలు సంబర పడవచ్చా? అనే విషయాన్ని పరిశీలిస్తే, సామాజికంగా వెనుకబడిన హిందూ బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం పెరిగినట్లు? రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న వీరికి పెరిగిన 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం బీసీ కులాలకు కేటాయిస్తే, ఇక మిగిలింది 32 శాతం.

# కాకినాడ ఐ డి ఏ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం. డా వీర్రాజు

**కాకినాడ, నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి )**ఐడిఎ ఆధ్వర్యాన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక గ్లోబల్ ఆస్పత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్జికల్ ఆంకాలజిష్ట్ డా వీర్రాజు మాట్లాడుతూ ఈ రోజు క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించడం మరియు చికిత్స గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి ఉద్దేశించబడిందని అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 7 న జరుపుకుంటారు అని అన్నారు భారతదేశంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి, అప్పటి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ 2014 సెప్టెంబర్‌లో ఈ రోజును ప్రకటించారని,క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ముఖ్యంగా ముందస్తుగా గుర్తించడం మరియు నివారణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశం అని, మీ శరీరంలో ఏదైనా అసాధారణమైన మార్పు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని భయం, అపోహలు వీడి, వైద్యులు సూచించిన విధంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా మీ ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ "రేడియోధార్మికతపై పరిశోధన చేసి, క్యాన్సర్ చికిత్సలో పునాది వేసిన నోబెల్ గ్రహీత మేరీ క్యూరీ జయంతి కూడా ఆ రోజే కావడం విశేషం అని ,క్యాన్సర్‌ను ఎదుర్కోవడానికి ఈ క్రింది అంశాలపై దృష్టి సారించాలని, అవి క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే, చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు, జీవితకాలం పెరిగే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, సాధారణ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం ప్యాప్ స్మియర్ ,అలాగే క్యాన్సర్ నివారణ కోసం పొగ తాగడం మరియు పొగాకు నమలడం మానివేయాలని, అన్ని రకాల నోటి క్యాన్సర్లకు ప్రధాన కారణం ఇదే అని, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా ఉండే




ఆహారం తీసుకోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు రెడ్ మీట్ తగ్గించడం,మద్యపానం మానేయాలని కోరారు. రోజువారీ శారీరక శ్రమ ఆరోగ్యకరమైన బరువును అదుపులో ఉంచుతుంది మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని,కొన్ని క్యాన్సర్లకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ టీకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు,మణి, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతాలాపన వేడుకలు

**గోపాలపురం, నవంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** వందే మాతరం గీతం స్ఫూర్తి గా జాతి మొత్తం దేశభక్తి వైపు తిరిగి స్వతంత్ర పోరాటం చేశారని రాజాం పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానో పాధ్యాయులు ఎమ్. శ్రీనివాస్ శుక్రవారం వందే మాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలు గెడా శ్రీనివాస్ (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ) విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వందేమాతర గీతం ఆలపించి ...వందేమాతరం స్ఫూర్తి తో దేశభక్తి కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎమ్.శ్రీనివాస్ మాట్లాడుచు భారతదేశం సస్యశ్యా మలంగా ఉండడానికి వందేమాతర ఉద్యమం చాలా దోహదపడిందని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమంలో వందేమాతరం చాలా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని



పేర్కొన్నారు. మద్దాల నాగేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ సాధారణ పౌరులు కూడా దేశభక్తి కలిగి ఉండి స్వాతంత్రం సిద్ధించడం కోసం చేసే ప్రతి ప్రయత్నంలో కూడా వందేమాతరం ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100అడుగుల జాతీయ పతాకాన్ని పాఠశాలనుండి



దొండపూడి వరకు ..వందేమాతరం నినాదాలతో... భరత మాతకు జై అంటూ... ప్రజలు అందరకు వందేమాతరం గేయం రచించి 150సం. అయినదని తెలియచేస్తూ వలి మాస్టారు నిర్వహణలో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

సేంద్రియ ఎరువులు ముద్దు రసాయన ఎరువులు వద్దు





**కుందుర్పి నవంబర్ 7 మీ వార్తా ప్రతినిధి** కుందుర్పి మండలం కెంచంపల్లి గ్రామంలో సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైంటిస్ట్ డాక్టర్ కరుణాకర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బీర లింగప్ప పాల్గొని డాక్టర్ కరుణాకరన్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వాడకం వలన భూమి సారవంతంగా ఉంటుంది. రసాయన ఎరువులు వాడకం వలన నష్టం ఎలా ఉంటుంది. అలాగే సేంద్రియ వ్యవసాయం వాడడం వలన భూమి సారవంతంగా తయారవుతుంది పంటల బాగా పండుతాయి రైతు కూడా ఆరోగ్యంగా ఉంటాడు. రసాయన ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతం తగ్గుతుంది అనేక అనారోగ్య సమస్యలు బిపి, షుగర్, క్యాన్సర్ రోగాల బారిన పడతారు. దీన్ని అందరూ అవగాహన చేసుకుని సేంద్రియ వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సేంద్రియ వ్యవసాయం చేసిన జి నాగభూషణ తోటలో వరిని సందర్శించి వరి పంట బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎస్ఎంఎస్ శివతేజ, ఫీల్డ్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంతమ్మ, ఎస్ టి ఓ జగదీష్, జిహెచ్ కల్పన, గ్రామ రైతులు ప్రజల పాల్గొన్నారు.

# సింగం జగపతిరామయ్య పుట్టినరోజు సందర్భంగా పేదలకు వైద్య సేవలు





**తాడేపల్లిగూడెం నవంబర్ 07( మీ వార్త ప్రతినిధి)** పుట్టినరోజుల సందర్భంగా అనవసర ఖర్చులు చేయకుండా, సింగం జగపతిరామయ్య పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు సింగం జగపతిరామయ్య పుట్టినరోజు సందర్భంగా స్థానిక మాగంటి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుట్టినరోజు అంటే అనవసర ఆర్భాటాలు చేయకుండా ప్రధాని మోదీ ని ఆదర్శం గా తీసుకుని పేదల కు వైద్య సేవలు అందించటం అభినంద నీయమని అన్నారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ స్వర్గీయ సింగం పట్టాభి విగ్రహం ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం లో రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కాన్సర్, గుండె, ఊపిరితిత్తులు,షుగర్, బిపి, నేత్ర వైద్యం, దంత వైద్యం తదితర అన్ని విభాగాలకు సంబంధించి పరీక్షలు చేసి, ఉచిత చికిత్స, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎం.ఏసుబాబు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయితంపూడి శ్రీదేవి, బిజెపి తాడేపల్లి గూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, పసుపులేటి రామారావు, జనసేన నాయకుడు చాపల రమేష్, సింగం సుబ్బారావు, చీకటి మిల్లి మంగరాజు, సింగం త్రిమూర్తులు తదితరులు మాట్లాడారు.

# పెడన నియోజకవర్గం లో ( ప్రజా దర్బార్ )

**(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7)** గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజలు, పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన నియోజకవర్గ తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు, నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిశ్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే పెడన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా



లక్ష్యం.అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి,అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పోలవరం మండలం ర్యాలీ

క్యాన్సర్ నివారణకు స్క్రీనింగ్ అవసరం పిహెచ్సి వైద్యాధికారి మురళీధర్.



**పోలవరం(మీ వార్త ప్రతినిధి) నవంబర్ 7:**జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని, పోలవరం మండలం వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం" అనే నినాదంతో సోమవారం పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కె.మురళీధర్ ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ు ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, అసమతుల్య ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా బీపీ, షుగర్‌తో పాటు క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను ఆలస్యంగా గుర్తించడం వల్ల చికిత్స క్లిష్టమై, రోగులు మరియు వారి కుటుంబాలు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని తెలిపారు.అలాగే, 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరుడు నోరు, రొమ్ము, గర్భాశయ ముఖం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చేయించుకోవచ్చని సూచించారు. ఇంటింటికి వెళ్లే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద లక్షణాలు ఉన్న వారిని వెంటనే మెడికల్ కాలేజీలలో ఏర్పాటు చేసిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేయడం ద్వారా ఉచిత చికిత్స అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కె. వాసు, ఎంపీహెచ్ఇఓ జారం ప్రసాద్, హెచ్‌వీలు టీ. పోసమ్మ, వై. గంగాభవాని, హెచ్ఏ జి. చంద్రశేఖర్, ఏఎన్ఎంలు కుమారి, సీతమ్మ, గౌరీ లక్ష్మి, సుధారాణి, చంద్రమ్మ, ఎమ్మెల్ హెచ్పీ లు నాగలక్ష్మి, విజయలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యం నారాయణతోనే సాధ్యం...ప్రిన్సిపల్ యాన్పి

**తాడేపల్లిగూడెం నవంబర్ 07( మీ వార్త ప్రతినిధి )** విద్యార్థులకు నైపుణ్యం పొందాలంటే నారాయణ తోనే సాధ్యమని ప్రిన్సిపల్ యాన్పి తెలిపారు, గురువారం నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో స్టూడెంట్స్ లెట్ కాన్ఫరెన్స్ లెట్కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోఆర్డినేటర్ మరియా పాల్గొన్నారు. ఎల్కేజీ, యూకేజీ తరగతి విద్యార్థులు మొదటి




సెమిస్టర్ లో నేర్చుకున్న పాఠ్యాంశాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సమక్షంలో అద్భుతంగా ప్రదర్శించారు. లెడ్ కార్యక్రమంలో విద్యార్థులకు నైపుణ్య వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్ నాయకత్వ లక్షణాలు విద్యార్థులకు నేర్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాన్పి, ఏజీఎం రామిరెడ్డి, ఆర్ ఐ బి సురేష్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ మరియా, జోనల్ కోఆర్డినేటర్ రాణి ప్రదీప్ శెట్టి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం లో ఘనంగా "వందేమాతరం" గేయం ఆలాపన




**ఉండ్రాజవరం, నవంబర్ 7 ( మీ వార్త విలేఖరి)** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుడు బకిం చంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం" గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చిందని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్, గేయ రచయిత కోట రామ ప్రసాద్ వివరించారు.బకిం చంద్ర ఛటర్జీ "వందేమాతరం" గేయం రచించి నూట ఏభై సంవత్సరాలు నిండిన సందర్భంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు యావత్ భారత దేశంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం ఉదయం పాలంగి గ్రామ సచివాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కోట రామ ప్రసాద్ పాల్గొని వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యత వివరించారు. అనంతరం గ్రామ సచివాలయం కార్యదర్శి మహమ్మద్ హసన్ జానీ, స్థానిక రెండవ నెంబర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, పుర ప్రజలు అందరూ కలిసి వందేమాతరం గేయం ఆలపించారు.

## మాజీ మంత్రి గొల్లపల్లి ని చరవాణి లో పరామర్శించిన వైసీపీ అధినేత జగన్

**రాజోలు, నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి)** అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న మాజీ మంత్రి రాజోలు వైసీపీ ఇంచార్జి గొల్లపల్లి సూర్య రావు ను వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్ లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అన్ని వేళల అండగా ఉంటుంది అని జగన్ హామీ ఇచ్చారు. అయన తనయుడు గొల్లపల్లి శ్రీధర్ తో మాట్లాడి దైర్యం చెప్పారు. వీరితో రాష్ట్ర కా ర్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి నేతల నాని ఉన్నారు.



## గూడూరు రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవందేమాతరం 150 వ. వేడుకలు



(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7)రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గూడూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోలపల్లి రజిని కుమార్ గారి ఆధ్వర్యంలో వందేమాతరం 150 వ సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మద్దిరాల మేరీ సౌజన్యకుమారి రాయవరం పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు గారు పెడ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ము నగాల పెడన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మునగాల నాగ భాస్కరరావుల గూడూరు మండల చేనేత విబాగా అద్యక్షులు చిన్న వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం తదితరులు అందరు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యం...


45దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ...

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు.మొత్తం 161 వినతులు ప్రజాల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## వందేమాతర గీతం రచించి 150 వసంతాలుఐన సందర్భంగా పెడన మండలం చెన్నూరు జెడ్పి హై స్కూల్ నందు విద్యార్థుల చేత వందేమాతర గీతం



(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7) పూర్తి చేసుకున్న సందర్భంగా పెడన మండలం చెన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థుల చేత వందేమాతర గీతం ఆలపింపచేసి వందేమాతర గీతం పై ఎస్సే రైటింగ్, క్విజ్ మరియు స్పీచ్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించి ఒకటవ, రెండవ మరియు మూడవ స్థానాలు గెలుపొందిన వారిని అభినందించి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు , ఇంగ్లీష్ టీచర్ గోపాల బాలకృష్ణ మరియు ఇతర టీచర్లు అందరి సహకారంతో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి గాజులు సిద్ధార్థ కుమార్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## యాదవుల కుటుంబాలకు అండగా ఉంటాం.. పోలవరం నియోజకవర్గం యాదవుల సంఘం అధ్యక్షుడు

నాలి శ్రీను,



జీలుగుమిల్లి, నవంబర్-06, (మీ వార్త ప్రతి నిధి) యాదవులంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నాలి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటియాకులగూడెంలో యాదవ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులంతా రాజకీయాలకతీతంగా కలసికట్టుగా ఉండాలని అన్నారు. వర్గాలుగా విడిపోతే మనకే నష్టమని అన్నారు. మండలంలో ఆరు పంచాయతీలలో యాదవు లు బలంగా ఉన్నారని గుర్తు చేశారు. రాజకీయంగా పదవులు సాధించాలంటే సమిష్టిగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లా గోపన్నపాలెంలో ఈ నెల 16న జరిగే జిల్లాస్థాయి యాదవ వన సమారాధనను జయప్రదం చేయాలని అన్నారు అనంతరం మండల స్థాయి యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యవర్గంలో మండల యాదవ సంఘం అధ్యక్ష, జనరల్ సెక్రెటరీగా మేకల శ్రీను (తాటియా కులగూడెం), ములకాల సుబ్బారావు (పి.అంకంపాలెం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పేరం జగన్, కోశాధికారిగా మెతికపల్లి అయ్యప్ప, కార్యదర్శిగా ధారబోయిన మురళిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముద్రగడ చిన్నారావు, తోట బాలు, నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు కూరాకుల రవీంద్ర, గుడ్ల రాంబాబు, నెర్సు రవీంద్ర, రాయి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

# సేవలను వేగంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం




పెంటపాడు నవంబర్ 07 ( మీ వార్త ప్రతినిధి ) ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా అందించడమే వాట్సాప్ గవర్నెన్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని పెంటపాడు మండలం జనసేన పార్టీప్రధాన కార్యదర్శి,ప్రత్తిపాడు గ్రామం జనసేన పార్టీ ఇంచార్జ్ చెరుకూరి జగత్ సోమశేఖర్ ( పండు ) అన్నారు.పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రత్తిపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి జవ్వాది నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు.జిపిడిఓ జవ్వాది నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు సులువుగా అందించడంలో అందించడం ముఖ్యంగా ప్రజలకు అవసరమయ్యే కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ పత్రాలు, వివిధ రకాల ధ్రువపత్రాలను నేరుగా ఇంటి వద్ద నుండి పొందవచ్చు అని ఆయన తెలిపారు.ఈ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను ప్రజలకు సులభంగా,వేగంగా అందించడం జరుగుతుందన్నారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దనే ఉండి 95523 00009 అనే ప్రభుత్వ నెంబర్ కు హాయ్ అని పంపితే, మన సమస్యను వారు మెసేజ్ ద్వారా అడుగుతారు ఆ సమయంలో మన సమస్యను వారికి చెప్పినట్లయితే ఇంటి వద్ద నుండే సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన అన్నారు.ప్రజలకు ఇంతటి సులభతరమైన సేవలను అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వీర్ల కృష్ణ,ఆరాధ్యుల అంజి,( పెంటపాడు బిజెపి అధ్యక్షుడు ) మట్ట రాంబాబు ( జనసేన గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ), కురెళ్ళ రవితేజ, ( జూనియర్ అసిస్టెంట్ )సచివాలయం సిబ్బంది.ఆర్.కాంతామని, మంజులత, రజిని, శ్యాం బాబు. సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందులు షాపులు తనిఖీ చేసిని వ్యవసాయ శాఖ అధికారి





దేవీపట్నం,నవంబర్ 07(మీ వార్త ప్రతినిధి): దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో నారాయణ ఫెర్టిలైజర్ షాప్ నందు ఎరువులు షాపు తనిఖీ చేసి, ఎరువుల నాణ్యత ప్రమాణాలు కొరకు రెండు రకాల ఎరువులు నమూనాలు ఉన్న (20:20:0:13 15:15: 15:09) తీయడం జరిగింది.ఎరువుల నిల్వ 12.5 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది.ఎరువుల నమూనాలు తీసుకొని ల్యాబ్ లకు పంపించడం జరుగుతుంది.ఈ సందర్భంగా రైతులకు తెలియజేస్తూ విత్తనాలు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకొని కొనుగోలు చేయాలి.అదీకృత డీలర్ నందు మాత్రమే కొనుగోలు చేయాలని తెలియజేయడమైనది.ఎక్కడైనా ఎరువులు, పురుగు మందులు గాని విత్తనాలు అధిక ధరలకు విక్రయించి నట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఎవరైనా లైసెన్స్ లేకుండా అక్రమంగా విత్తనాలు ఎరువులు, పురుగుమందులు అమ్మి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ పై స్థానిక ఎమ్మెల్యే కాగిత ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన గూడూరు మండల వైస్సార్సీపీ నాయకులు హాట్ కామెంట్స్



(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7) సంఘ మధు సూధనరావు ఎంపీపీ, గూడూరు మండలం పార్టీలకు అతీతంగా రైతులకు న్యాయం చేయండి మొంథా తుఫాన్ కారణంగా పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలంలో పంట పూర్తిగా దెబ్బతిన్న సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము తో కలిసి మేము నష్టపోయిన పంటను పరిశీలనకు వెళ్ళినప్పుడు రైతులు కన్నీరు పెట్టుకున్నారని, ఎకరానికి 30 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టుకున్నామని, ఈ తుఫాను వల్ల పంట పూర్తిగా దెబ్బతినడంతో దిక్కుతోచని పరిస్థితి లో ఉన్నామని రైతులు ఆవేదన చెందారని ఎంపీపీ తెలిపారు.వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనాకు వచ్చి నేలకొరిగిన పంటను మాత్రమే నమోదు చేయమని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు జారీ అయ్యాయి అని.. అయితే తుఫాను కారణంగా నేలకొరిగిన పంటే కాకుండా భారీ గాలులు వీయడంతో పాలు పోసుకునే దశలో ధాన్యానికి ఉన్న పొట్టు రాలిపోవడం దాన్యం గింజ కూడా తయారవ్వకుండా నష్టం జరిగిందని అది కూడా ఒక రకంగా పంట నష్ట పోవడమేనని ఎంపీపీ తెలిపారు.పెడన నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడిన ప్రాంతం కావడంతో వేరే వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం లేదని పూర్తిగా వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతుకుతున్న రైతులను పరామర్శించాడానికి వచ్చిన వై యస్ జగన్ పై మీరు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని... ఫేక్ ఆర్టిస్టులను పెట్టుకుని రాజకీయాలు చేయడం ఈ వైస్సార్సీపీ పార్టీ కి లేదని ఎద్దేవా చేశారు.రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాలని వైస్సార్సీపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.వైకాపా ప్రభుత్వం హయాంలో పంట ఇన్సూరెన్సుకి పూర్తి బాధ్యత తీసుకుందని అన్నారు.ఈకార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గోరి పర్తి రవికుమార్, గూడూరు ఎం. పి. పి. సంఘ మధుసూదన్ రావు, కృష్ణాజిల్లా కార్యనిర్రోహణ కృష్ణాజిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి వర్ణం పెదబాబు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ కారుమంచి కామేశ్వరరావు,గూడూరు మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సమ్మెట జయవర్ధన్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ





ప్రత్తిపాడు నవంబర్ 7 న్యూస్ (మీ వార్త ప్రతినిధి). అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవం సందర్భంగా "ప్రభుత్వం సుపరిపాలన" అనే అంశంపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకెళ్లి, వాటి పనితీరు, నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమం అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్య అతిథిగా హాజరై, వందేమాతరం రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ, "వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తైన ఈ సందర్భంలో ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు విద్యార్థుల్లో ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంచడం మంచి ప్రయత్నం ,ఇది వారిలో చైతన్యం, బాధ్యతా భావాన్ని పెంచుతుం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

## మహిళలు చేతి వృత్తుల ద్వారా ఉపాధి పొందాలి.

ఎంపీటీసీ నాలి శ్రీను..



**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో శుక్రవారం హెూప్ మినిస్ట్రీస్ సహకారంతో మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు ఎంపీటీసీ నాలి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. హెూప్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారిని అభినందించారు. స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. 35 కుట్టుమిషన్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు. మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోట బాలు. యూత్ లీడర్ దగ్గు మిల్లి ఆంజనేయులు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మామిడి రాజు బాబు రెండు వేల రూపాయల నగదు వితరణ




**వి.ఆర్.పురం, నవంబర్ 07(మీ వార్త విలేఖరి)** అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలం సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణయ్యల ఇళ్లలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇంట్లోని గృహెూపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు విషయం తెలుసుకున్న టిడిపి నాయకులుమామిడి రాజబాబు అగ్ని ప్రమాద బాధితులకు 2 వేలు రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్రా నరేష్,తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు మొలకాల సాయి, పార్టీ సీనియర్ నాయకులు బొర్ర నరసింహారావు, ముత్యాల సిద్దార్థ, సొసైటీ మాజీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, భాను, అంజన్ రావు, పండు తదితరులు ఘటన స్థలానికి చేరుకుని బాధితులను చూసి పరామర్శించారు.ఈ సంఘటనపై దయతో అభిమానంతో బాధిత కుటుంబాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని హామీ ఇచ్చారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

ఉత్తమ ఉపాధ్యాయుడు మచ్చా బాబురావుకి ఘన సన్మానం

విస్సాపురం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం



**ఎటపాక, నవంబర్ 07 , మీ వార్త ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం దబ్బనూతల గ్రామంలో ఉపాధ్యాయ వృత్తిలో విధులు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌరవం పొందిన మచ్చా బాబురావుని,ఆయన మొదటి నియామక స్థలమైన నేటి అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం,విస్సాపురం ఎం.పి.పి.ఎస్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా తన పూర్వ పాఠశాలను సందర్శించిన బాబురావు,పాఠశాల ఆవరణలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పూర్వ విద్యార్థులు,గ్రామ పెద్దలు చూపిన ప్రేమ,గౌరవానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో నిలదొక్కుకోవడం తాను గురువుగా పొందిన గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ పొడియం కృష్ణ పాల్గొన్నారు.కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సోడే దారోగి, ఉపాధ్యాయులు కుర్సం రాకేష్ పర్యవేక్షించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాడే వెంకటేష్, కోర్స ముత్తయ్య, వాడే నాగేష్, వాడే రాజు, వాడే రాము, వాడే చందరావు, సున్నం బాలరాజు, సున్నం వెంకటేష్, విద్య కమిటీ చైర్మన్ వాడే రాజు, పూర్వ విద్యార్థులు వాడే శ్రీను, తెల్లం నాగేష్, వాడే ప్రసాద్, కోర్స సతీష్, వాడే చిలకమ్మ, కారం నాగరాజు, పరమేష్, చిన్నబాబు, రాజేష్, వెంకటేష్, రాంబాబు, కృష్ణ, పాపారావు, గిరి, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.తమ ప్రియమైన గురువును సన్మానించుకోవడం తమ జీవితంలో చిరస్మరణీయ ఘట్టమని గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# దివ్యాంగుల పిల్లలతో బర్తడే కేక్ కట్ చేయించిన.. రామ రాజు



**గోకవరం నవంబర్ 7 ...( మీ వార్తా ప్రతినిధి )** గోకవరం మండలం గోకవరం గ్రామంలో దొరల రామాలయం వద్ద ఉన్న భవిత దివ్యాంగుల సెంటర్లో చదువుకుంటున్న రాఘవ పుట్టినరోజు సందర్భంగా. గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జనసేన నాయకులు ఎంపీపీ స్కూల్ చైర్మన్ నక్క రామరాజు రాఘవతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. భవిత దివ్యాంగుల సెంటర్లో 23 మంది పిల్లలకు స్వీట్లు, పెన్నులు, రామరాజు చేతుల మీదగా అందజేశారు. అందరిలాగే దివ్యాంగులు పిల్లలు కూడా తమ పుట్టినరోజు ఆనందంగా జరుపుకోవాలని మంచి ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నక్క రామరాజు పిల్లలతో కేకును కట్ చేయించారు. పిల్లల ఆనందభావాలు, చిరునవ్వులు చూసి ప్రతి ఒక్కరి మనసు తృప్తి చెందింది. ఈ క్షణాలు మానవత్వం, ప్రేమ, సేవ అనే విలువలను ప్రతిబింబించాయి. అదేవిధంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి మీడియా మిత్రులు జనసేన నాయకులు రామ సేన సభ్యులు భవిత స్కూల్ ఉపాధ్యాయలు విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని పాడి దేశభక్తులు ఉన్న ప్రేమను చాటుకున్నారు నక్కా రామరాజు మాట్లాడుతూ వందేమాతరం దినోత్సవం సందర్భంగా దేశానికి సేవ చేయాలనే భావం, పిల్లల పట్ల ప్రేమ, మానవత్వం కలిసిన ఈ వేడుక నిజమైన భారతీయతకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజం మరింత అందంగా మారుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోకవరం జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు దోసపాటి సుబ్బారావు ప్రగడ ప్రభ,, జనసేన మీడియా సెల్ అధ్యక్షులు మహిపాల పాండురాజు రామసేన సభ్యులు దోసపాటి సుబ్బారావు (చిట్టి ) తాటికొండ సురేష్ మండే గౌతమ్ ఆదం మణికంఠ అంబటి నాగు, మీడియా మిత్రులు వెంకట రామకృష్ణ మెడికల్స్ శివరామకృష్ణ, స్టూడియో బుజ్జి, గని, శ్యామ్, ఉదయ్ కుమార్,, హనుమంతు, భవిత సెంటర్ ఉపాధ్యాయులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పి. వి. ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి అందరికి కృతజ్ఞతలు





**(మచిలీపట్నం మీ వార్త విలేఖరి నవంబర్ 7)**పి. వి. ఫణి కుమార్ కు పదవి ఇచ్చినందుకు 45వ డివిజన్ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్,మంత్రి కొల్లు రవీంద్ర , ఎంపీ. వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావులకు కృతజ్ఞతలు......నిజాయితీ, నైతిక విలువలతో కష్టపడి పని చేసే మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,పి. వి. ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇప్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, లతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కు 45వ డివిజన్ సచివాలయ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసి, పి. వి. ఫణి కుమార్ దంపతులను డివిజన్ సచివాలయం వద్ద అభినందించి,ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి 45వ డివిజన్ పెద్దలు అయిన, ఇంజనీర్ ఆర్వీఎస్ మురళీధర్, డాక్టర్ బొల్లా ప్రసాద్ లు మాట్లాడుతూ.....నీతి నిజాయితీలతో కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగిన పి. వి. ఫణి కుమార్ కు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి,ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లు గుర్తించి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇప్పించినందుకు వారికి, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఫణి కుమార్ 45వ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, డివిజన్ ప్రజల అవసరాలను తీర్చే విధంగా డివిజన్లో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, డివిజన్లోని ప్రతి ఇంట్లో ఫణి కుమార్ ను తమ సొంత మనిషిలా అభిమానిస్తూ డివిజన్ ప్రజల మన్ననలు ఏ విధంగా పొందారో, అదేవిధంగా రాష్ట్రంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తించి వారి ఉన్నత స్థితికి ఫణి కుమార్ కష్టపడి పనిచేసి, రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొల్లు రవీంద్ర కు మంచి పేరు తీసుకురావాలని ఫణి కుమార్ కు వారు సూచించారు.45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ...... 45వ డివిజన్ ప్రజల అభిమానంతోనే ఇంతటి రాష్ట్రవ్యాప్త పదవి దక్కిందని, కష్టపడి పనిచేసి మంత్రి కొల్లు రవీంద్రకు, ఎంపీ, వల్లభనేని బాల సౌరికి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుకు మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో డివిజన్లో సబ్ జైల్ డ్రైన్, సాయిబాబా గుడి వద్ద రెండు కల్వర్టర్లు వేయించడం జరుగుతోందని, డివిజన్లో ఇంకా చేయవలసిన పనులు అనేకం ఉన్నాయని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు ల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా కూడా పరిచయాలు పెంచుకుని చంద్రబాబు ప్రవేశపెట్టిన పిఫోర్ విధానం ద్వారా డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి, 45వ డివిజన్ ను మచిలీపట్నం నగరంలో ఒక ప్రత్యేక ఆకర్షణ గల డివిజన్ గా అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు నడిపిస్తానని డివిజన్ ప్రజలకు ఫణి కుమార్ హామీ ఇచ్చారు. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా డివిజన్ సచివాలయం ముందు ఫణి కుమార్ దంపతులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, మరియు సచివాలయ సిబ్బంది, డివిజన్ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం





శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ, నవంబర్ 7 ( మీ వార్త ప్రతినిధి)** కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమడి కొండబాబు పేర్కొన్నారు.రోడ్ ప్రమాదాల్లో గాయపడి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధోనే గంగరాజు, కంచర్ల శ్రీలక్ష్మి కుటుంబసభ్యులకు శుక్రవారం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమాను ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఇన్సూరెన్సు ఏర్పాటు చేసి ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 5 లక్షల గాయపడిన వారికి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, మరణించిన కార్యకర్తల పిల్లలకు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా ఉచిత విద్య కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, ఎస్ కె రహీమ్, మూగు రాజు, అమలకంటి బలరాం, ఏరిపిల్లి రాము, ప్రకాష్, చోడిపిల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా నూరు శాతం నిరోధించవచ్చు

**ముందుగానే క్యాన్సర్ ను గుర్తిస్తే తగిన వైద్యం అందించవచ్చు**

**భీమవరంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మీ**

**భీమవరం నవంబర్7 మీ వార్తా జిల్లా ప్రతినిధి** ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా నూరు శాతం నిరోధించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పరిష్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి ప్రకాశం చౌక మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించినట్లయితే వ్యాధి నుండి కోలుకునే అవకాశం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ వ్యాధి పట్ల స్త్రీ, పురుషులు తేడాలేకుండా ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు ముందస్తుగా నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ క్యాన్సర్ అంటే భయపడాల్సిన పని లేదని, ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయగల వ్యాధి ఇది అన్నారు. మహిళలు మొహమాటం, బిడియంతో వెనుకంజ వేయకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలన్నారు. సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం, జీవన శైలిలో మార్పులు రావడంతో బిపి, షుగర్ లతోపాటు ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం చాలా ఎక్కువ సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు గుర్తింపబడుతున్నాయన్నారు. వీటిలో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడటంతో రేడియో, కీమో చికిత్సలు తీసుకోవలసిన అవసరం రావడం, తిరిగి నయం చేయలేని స్థితిలో వుండటంతో అధిక మరణాలు



సంభవిస్తున్నాయన్నారు కార్యక్రమంలో ఎస్పీ నయీం అస్మీ, ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ బి. గీతా బాయి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, డీఈవో ఇ నారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం

**-సిఐ,ఎస్సై నేతృత్వంలో సిబ్బంది గీతాలాపన**

**-జాతీయ భావాన్ని చాటిచెప్పిన ఎటపాక పోలీస్ సిబ్బంది**



**ఎటపాక, నవంబర్ 7, మీ వార్త ప్రతినిధి:** భారత స్వాతంత్ర్య పోరాటంలో అపారమైన స్ఫూర్తిని రగిలించిన చారిత్రక జాతీయ గీతం 'వందేమాతరం' 150 వసంతాలు పూర్తి చేసుకున్న మహోన్నత సందర్భాన్ని పురస్కరించుకుని, ఎటపాక పోలీస్ స్టేషన్ ప్రాంగణం శుక్రవారం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.పోలీస్ ఉన్నతాధికారులు సిఐ కన్నపరాజు,ఎస్సై జి అప్పలరాజు నేతృత్వంలో, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు సహా సిబ్బంది అందరూ కలిసి ఉదయం సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని అత్యంత నిబద్ధతతో నిర్వహించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ మహోన్నత గీతం యొక్క ప్రాశస్త్యాన్ని, దాని చారిత్రక నేపథ్యాన్ని గుర్తు చేసుకుంటూ, ఈ సామూహిక గీతాలాపన దేశ సేవలో నిత్యం ఉండే పోలీస్ సిబ్బందికి కొత్త ఉత్సాహాన్ని, జాతీయ స్ఫూర్తిని ఇచ్చిందని అధికారులు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా దేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీకగా నిలిచే ఈ గేయాన్ని ఆలపించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా గర్వంగా ప్రకటించారు.

## వందేమాతరం గీతం రచించి నేటికి 150 ఏళ్లు

**డీఎస్పీ డాక్టర్ జి శ్రీ వేద ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన**

**నరసాపురం నవంబర్ 7 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** భారతదేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన "వందేమాతరం" గీతానికి నేటితో 150 ఏళ్లు నిండాయని డీఎస్పీ డాక్టర్ జి శ్రీ వేద అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తిఅయిన సంధర్భంగా నర్సాపురం డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీ వేద ఎస్సై జయలక్ష్మి డిఎస్పి పోలీస్ కార్యాలయ సిబ్బంది కలసి డాక్టర్ జి శ్రీ వేద వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం డీఎస్పీ డాక్టర్ జి శ్రీ వేద మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు ఈ గేయం రణ నినాదంలా నిలిచిందన్నారు. శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించి, స్వతంత్ర్య సమరయోధు



లకు మనో బలాన్ని ఇచ్చిందన్నారు. వందేమాతరం అన్న ఒక్క మాట బ్రిటిషర్లను భయపెట్టిందన్నారు. ఈరోజుకి వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన ప్రతీ ఒక్కరికీ దేశభక్తి నిండి ఒళ్ళు పులకరిస్తుందన్నారు. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భవితరాలకు ఘనంగా తెలియజేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పోలవరం మండలం ర్యాలీ

**క్యాన్సర్ నివారణకు స్క్రీనింగ్ అవసరం బి పిహెచ్సి వైద్యాధికారి మురళీధర్.**

**పోలవరం(మీ వార్త ప్రతినిధి) నవంబర్ 7:**జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని, పోలవరం మండలం వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం" అనే నినాదంతో సోమవారం పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కె.మురళీధర్ ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ం ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, అసమతుల్య ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా బీపీ, షుగర్‌తో పాటు క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను ఆలస్యంగా గుర్తించడం వల్ల చికిత్స క్లిష్టమై, రోగులు మరియు వారి కుటుంబాలు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని తెలిపారు.అలాగే, 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరుడు నోరు, రొమ్ము, గర్భాశయ ముఖం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్



పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చేయించుకోవచ్చని సూచించారు. ఇంటింటికి వెళ్లే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వెంటనే మెడికల్ కాలేజీలలో ఏర్పాటు చేసిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేయడం ద్వారా ఉచిత చికిత్స అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కె. వాసు, ఎంపీహెచ్ఇఓ జారం ప్రసాద్, హెచ్‌వీలు టీ. పోసమ్మ, వై. గంగాభవాని, హెచ్ఏ జి. చంద్రశేఖర్, ఏఎన్ఎంలు కుమారి, సీతమ్మ, గౌరీ లక్ష్మి, సుధారాణి, చంద్రమ్మ, ఎమ్మెల్ హెచ్‌పీ లు నాగలక్ష్మి, విజయలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నిర్మించదలచిన స్థలాన్ని పరిశీలించిన ఉన్నతాధికారుల

**రౌతులపూడి నవంబర్ 7. ( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** మండల కేంద్రమైన రౌతులపూడిలో పోలీస్ స్టేషన్ నిర్మించుటకు సూచించిన స్థలాన్ని పరిశీలించడానికి ఉన్నత అధికారులు శుక్రవారం అధికారులు స్థల పరిశీలన చేసారు. గ్రామం ఏర్పడిన నాటి నుండి ఈ స్థలాన్ని మహిళలు బహిర్భూమిగా వాడుతూ ఉన్నారు. కోట వీధి సెంటర్ స్త్రీల మరుగుదొడ్డి ఖాళీ స్థలాన్ని ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రజా ప్రతినిధు లు స్టేషను హౌస్ నిర్మించుటకు స్థల సేకరణలో ఈ స్థలాన్ని అధికారులకు చూపించారు. అయితే అంతకుముందే గ్రామ మధ్యలో ఉన్న ఈ గ్రామ స్థలాన్ని, గ్రామ యువత గ్రామ నాయకులతో, నియోజవర్గ నాయకులతో ఈ స్థలములో ఒక గ్రంథాలయం, పిల్లలకు పార్కు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు 2019లో తెలియపరచుకున్నారు అప్పటి నియోజకవర్గ పెద్దలు తప్పనిసరిగా ఈ స్థలాన్ని గ్రంథాలయం మరియు పార్కుగా అభివృద్ధి చేద్దామని యువతకు గ్రామ పెద్దలకు మాట ఇచ్చారు. కానీ ఈ మధ్యకాలంలో సదర స్థలం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అనువుగా ఉంటుందని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటు



కంటే, గ్రంథాలయం, పిల్లలకు పార్కు ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థ కార్యకర్త సుర్ల శ్రీనివాసు కొంతమంది యువకులు చుట్టుప్రక్కల మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై శుక్రవారం సుర్ల శ్రీనివాసు తదితరులను స్టేషన్ హౌస్ అధికారి వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి అందిన ఫిర్యాదు పై స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చినబాబు, సత్తిబాబు, భద్రాచలం, చిన్న అప్పలనాయుడు, బాబురావు, రమేష్ మరియు కొంతమంది ఆడపడుచులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ కి ఎన్నికలు నిర్వహించండి.



**తాడేపల్లిగూడెం , నవంబర్ 7:( మీ వార్త ప్రతినిధి )**నిబంధనల ప్రకారం తాడేపల్లి గూడెం ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఎన్నికలు జరపాలని క్లబ్ సభ్యులు కోరారు. ఆమేరకు ప్రెస్ క్లబ్ సభ్యులు ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి దూసనపూడి సోమ సుందర్ కు శుక్రవారం వినతిపత్రాన్ని అందచేశారు.గత నలభై ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏ. పి. యూ. డబ్ల్యూ.జె.) కు అనుబంధంగా ఉన్న తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక 2023 నవంబరులో జరగ్గా ఆ కమిటీ పదవీకాలం ముగిసిందని వారా వినతిపత్రంలో తెలిపారు. ప్రెస్ క్లబ్ లో ఇటీవల జరిగిన పరిణామాలు ఎపియూడబ్ల్యూజే నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, గడువు ముగిసిన కార్యవర్గం స్థానంలో నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరపాలని వారా వినతిపత్రంలో కోరారు. ఈ అంశాన్ని యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి యూనియన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని డి. సోమ సుందర్ హామీ ఇచ్చారు.

## వందేమాతరం గీతం 150 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా వేడుకలు



**కాకినాడ నవంబర్ 7(. మీ వార్త ప్రతినిధి. ).** భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిన "వందేమాతరం" గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వందేమాతరం గీతం సిబ్బంది, విద్యార్థులు సమూహంగా ఆలపించారు..అనంతరం మహాత్మా గాంధీ మరియు డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు సమర్పించారు. ఆసుపత్రి సూపర్ డెంట్ డా.లావణ్య కుమారి మాట్లాడుతూ వందే మాతరం మన దేశానికి ప్రాణస్ఫూర్తి లాంటిది. ఇది మనలో దేశభక్తి, ఐక్యత, సేవా భావాలను మేల్కొలుపుతుందని మనమంతా ఆరోగ్యరంగంలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం ద్వారా దేశ సేవ చేస్తున్నాం. ఈ రోజు మనందరికీ గర్వదినం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎమ్వో డా.కోమల, డిసిఎస్ ఆర్ఎమ్వో డా.మెహర్, నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్-1కల్పనా మౌళి , ఇతర విభాగాల వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట ఆపన్న హస్తం........ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్..



**తాడేపల్లిగూడెం, నవంబర్07: ( మీ వార్త ప్రతినిధి )** ముఖ్యమంత్రి సహాయనిధి అనేది పేదల పాలిట ఆపన్న హస్తం వంటిది అని ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1లక్ష 25 వేల చెక్కులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం అందించారు. ఆర్థికంగా ఇబ్బందులతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన ఇద్దరుకు నేడు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. తాడేపల్లిగూడెం మూడో వార్డుకు చెందిన సింధూరీ కి రూ.85,000 లు చెక్కును వైద్యం నిమిత్తం అందించారు. అదేవిధంగా 25వ వార్డుకు చెందిన ఎస్. శ్రీనివాస్ రావు అనువారికి బ్రెయిన్ స్ట్రోక్ తో రావడంతో ఆయనకు వైద్యం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.40 వేలను అందించారు.ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న వారు రాష్ట్ర ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పుల్లా బాబి పాల్గొన్నారు.

## 150 సంవత్సరాల వందేమాతరం ఘనతను చాటిన మర్రిగూడెం విద్యార్థులు

**కూనవరం, నవంబర్ 07, మీ వార్త ప్రతినిధి :**భారత జాతీయ గీతం, వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కూనవరం మండలంలోని మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక మాక్ అసెంబ్లీ నిర్వహించారు.విద్యాశాఖ



ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏకకంఠంతో "వందేమాతరం" గేయం ఆలపించి దేశభక్తి భావాన్ని ఎలుగెత్తి చాటారు. ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వందేమాతరం గీతం ఆవిర్భావం, చరిత్రలో దాని ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సంగ్రామంలో దాని పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని దేశభక్తి భావాలను ప్రతిబింబించారు. విద్యార్థులు జాతీయ గీతం నేపథ్యంపై ప్రసంగాలు చేసి, జాతీయ సమైక్యతా సందేశాన్ని అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు బొరగం శ్రీనివాసులు వద్ద గ్రీవెన్స్ కార్యక్రమం





**ప్రజల సమస్యలకు వెంటనే స్పందించిన టిడిపి నేత**

**పోలవరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం.**

**పోలవరం,(మీ వార్త ప్రతినిధి)నవంబర్ 7:**పోలవరం మండలం పోలవరం గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకునే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ బొరగం. శ్రీనివాసులు నివాసంలో శుక్రవారం "గ్రీవెన్స్ కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వివరించారు. పాఠశాల, రహదారి, చెరువు మరమ్మత్తులు, డ్రైనేజీ వంటి సమస్యలను ప్రజలు వినిపించగా, బొరగం శ్రీనివాసులు వాటిని శ్రద్ధగా విని వెంటనే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించారు.ప్రజలు పోలవరం పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని, కొత్తూరు చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టాలని, పాత పట్టిసీమ రహదారి నుండి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, గ్రావెల్ రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బొరగం శ్రీనివాసులు ు ప్రజల సమస్యలు తనకు అత్యంత ప్రాధాన్యమని, వీలైనంత త్వరగా అన్ని అంశాలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యా సౌకర్యాల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగిస్తూ, ప్రతి కుటుంబం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ మడకం కన్నపారాజు, టిడిపి నాయకులు కుంచె. దొరబాబు, పాపోలు. గణపతిరత్తయ్య, జల్లేపల్లి పెద్ద అబ్బులు, పొట్ట రామారావు, బీజేపీ నాయకులు కరి బడి.నాగరాజు, జనసేన నాయకులు, సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, పూడి.వెంకట్రావు నునకాని.రాంబాబు, వులవల శ్రీనివాస్, డోకుల నాగేశ్వరరావు, కోడి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి.నాగరాజు, నల్లా.రాంబాబు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజలతో నేరుగా కలసి సమస్యలను విని స్పందించిన బొరగం. శ్రీనివాసులు ధోరణి కి స్థానికంగా ప్రజలు ప్రశంసలు కురిపించారు.

# జాతీయతా భావాన్ని అందరూ అలవర్చుకోవాలి





**ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి...**

**దేవీపట్నం,నవంబర్ 07(మీ వార్త ప్రతినిధి):** ప్రతీ భారతీయుడూ జాతీయతా భావాన్ని కలిగి ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో శు క్రవారం వందేమాతరం గేయం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమెకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని విద్యార్థినులచే ఆలపించారు. అనంతరం సభను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని 1876సం"లో బంకిం చంద్ర ఛటోపాధ్యాయ దీనిని ఆనందమటం అనే నవలలో దీనిని రచించిన గేయమన్నారు. అలనాడు బ్రిటిష్ వారిపై స్వాతంత్ర పోరాటంలో ఈ గేయం ఒక చైతన్యం రగిలించే గేయంగా ప్రాచుర్యం చెందినది అని దేశ సమైక్యతకు ఎంతో దోహద పడిందన్నారు.భారతీయ జాతీయవాదుల్లో ఉద్యమ స్ఫూర్తి నింపిన గేయమన్నారు. భారత రాజ్యాంగసభ దీనిని స్వాతంత్ర అనంతరం జాతీయ గేయంగా స్వీకరించటం జరిగిందని ప్రస్తుతం ఈ గీతానికి 150సం "లు పూర్తయిన సందర్భంగా భారత ప్రభుత్వ అధికారిక కార్యక్రమం గా చేపట్టాలని నిర్ణయం చేయటం చాలా శుభపరిణామమని కొనియాడా రు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, మండలపార్టీ అధ్యక్షు లు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు అధికారి ప్రతినిధి కనిగిరి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంజం సిద్దు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు పుట్టపల్లి నీలాలమ్మ, బీజేపీ ప్రతినిధులు కుంజం సత్యనారాయణమ్మ, మండలం నాయకులు శారపు పావని, మండల కార్యదర్శి పిల్లా కుమారి, సూర్య చంద్ర, పెసా అధ్యక్షులు యాట్ల రమేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ,యాట్ల ఆదినారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మద్దేటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, క్లస్టర్ ఇంచార్జి కనిగిరి సుభాష్, కుంజం రమేష్, తహసీల్దార్ సిహెచ్. శ్రీనివాస రావు, ఆర్ ఐ టి.లక్ష్మణరావు, కృష్ణ మోహన్,ఎంఇఓ టి.మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఆర్. వరలక్ష్మి,వ్యాయామో పాధ్యాయురాలు కె.చినపాప, సిహెచ్.గౌరమ్మ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డికి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు





**జనసేవకు అంకితమైన నాయకుడి పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా**

**పోలవరం,(మీ వార్త ప్రతినిధి),నవంబర్ 7:**ఏలూరు జిల్లా పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం మండల పరిషత్ అధ్యక్షుడు సుంకర వెంకటరెడ్డి గారి 69వ పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా, హర్షాతిరేకంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కేక్ కట్ చేసి సిబ్బంది, అధికారులు ఆనందాన్ని పంచుకున్నారు. ఆయన ప్రజా సేవా పట్ల అంకితభావం, గ్రామీణ అభివృద్ధి పట్ల చూపుతున్న కృషిని అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చెరుకూరి. శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ సెక్రటరీలు యు. రాజారావు, టి.విజయ కుమారి, ప్రసాద్, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, మరియు సిబ్బంది పాల్గొని ఎంపీపీకి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు అందజేశారు.మండల పరిషత్ అభివృద్ధికి ఆయన అందిస్తున్న దిశానిర్దేశం వల్ల అనేక పథకాలు విజయవంతమవుతున్నాయని సిబ్బంది తెలిపారు.సామాజిక సేవ, ప్రజా సంక్షేమం పట్ల అంకితమైన తన తపనతో సుంకర వెంకటరెడ్డి ప్రజల మనసులు గెలుచుకున్నారని వారు పేర్కొన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజా సేవ కొనసాగించాలని అందరూ ఆకాంక్షించారు.

## రాయని రైతుపోరాటానికి ప్రతిరూపం రంగా

**బాపట్ల నవంబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి** రైతు ఉద్యమ పితామహుడు ఆచార్య ఎన్ జి రంగా 125వ జయంతి సందర్భంగా బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అప్పికట్లలోని విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ,స్వాతంత్ర్య పోరాటంలో గాంధీతో కలిసి నడిచిన రంగా, పార్లమెంటు, శాసనసభల్లో ప్రజల కోసం, ముఖ్యంగా రైతుల కోసం పనిచేశారు అని అన్నారు.రంగాపై రాష్ట్రం ఏర్పరచిన వ్యవసాయ యూనివర్సిటీ, ఆయన సేవలకు నిదర్శనమని తెలిపారు.



## "వందేమాతరం" అంటే మాతృభూమిని వందనం పెడన జిల్లా పరిషత్ హైస్కూల్ నందు

**పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్**



**(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7)** పెడన నియోజకవర్గం తోటమూల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బంకిం చంద్ర ఛటర్జీ గారు రచించిన వందేమాతరం గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిదాయక గీతం...ఉద్యమానికి ధైర్యాన్నిచ్చిన ధ్వని తరంగం... "వందే మాతరం" గీతాన్ని బంకిం చంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875న స్వరపరిచారు."వందేమాతరం" అంటే మాతృభూమిని వందనం చేయుట అని అర్థం.వందే మాతరం స్వరంతోనే అనేక మంది యువకులు స్వతంత్ర ఉద్యమంలో భాగమయ్యారు ఈ 150 వసంతాలు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం వలన మన దేశ భక్తిని , సాంస్కృతిక ఐక్యతను, గుర్తుచేస్తున్నాయని అన్నారు.

## నాగుపై అసత్య ఆరోపణలు తగదు:

**టీడీపీ నాయకులు**




**కుక్కునూరు, అక్టోబర్ 07 ( మీ వార్త విలేఖరి)** ఇటీవల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముల్లిశెట్టి నాగేశ్వరరావుపై, ఇసుక, పోలవరం నిర్వాసితుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని, కొఃదరు వ్యక్తులు అసత్య ఆరోపణలు తగదని టిడిపి మండల నాయకులు కోటగిరి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం జరిగిప సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ మండలంలో టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు నాగు ముందుకొచ్చి మండల పార్టీ భాద్యతలు తీసుకోని పార్టీని బలోపేతం చేసి స్థానిక ఎన్నికలో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులను గెలిపించారని సత్యనారాయణ పేర్కొన్నారు. అలాంటి ఓ బిసి వర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడిని తొలిగించాలని కొందరు కుట్రపూరిత వ్యూహాలు పనుతున్నారని చెప్పారు. నాగుపై అసత్య ఆరోపణలు తగదని, ఈ నిరాదరన ప్రకటనలు ప్రజలు నమ్మరని సత్యనారాయణ హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పిచ్చుక రాజు, బొల్లి కృష్ణ, కరేటి అప్పారావు, గుర్రం ఉదయ్, గంజి రాంబాబు, నకిరికంటి వెంకన్న, రమణరాజు, అంగిరేకుల బాలాజీ, మడకం నాగేశ్వరావు, పులి శ్రీను, శీలం లక్ష్మయ్య పలువురు హజరయ్యారు

## విపత్తుల్లో అగ్నిమాపక శాఖ సేవలు విశేషం : మంత్రి



**బాపట్ల నవంబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి** మొంథా తుపాను సమయంలో అగ్ని మాపక శాఖ చూపిన సేవలు ఆదర్శప్రాయమని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.చీరాలలో విపత్తుల నిర్వహణ అగ్నిమాపక కేంద్రం భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.గుండ్లకమ్మ ప్రవాహంలో చిక్కుకున్న వారిని రక్షించిన సిబ్బందిని మంత్రి ప్రశంసించారు. ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,ప్రతి నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రాలు అవసర మన్నారు.జిల్లాలో 6,600 కోట్లతో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే కొండయ్య, అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శిశు సంరక్షణ దినోత్సవం



**చింతలపూడి : నవంబర్ 07. మీ వార్త విలేకరి** ఈరోజు అంతర్జాతీ య శిశు సంరక్షణ దినోత్సవాన్ని చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, గుమిశెట్టి భారతి మరియు వాలంటరీ సేవకురాలు తెరిసా రిటైర్డ్ టీచర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గైనకాలజిస్టు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ హర్షిత లు బాలింతలు పిల్లలకు పాలిచ్చే విధానం మరియు పరిసరాల నుండి ప్రతి తల్లి పిల్లలను ఎలా సంరక్షించుకోవాలో వివరించడం జరిగింది. అలాగే చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ జేబీ వుల్ల మాట్లాడుతూ పిల్లలకు సకాలంలో టీకాలు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు అనంతరం స్వచ్ఛంద సేవకు రాలు తెరిస్సా ఇసుకతో తయారుచేసిన కేరింగ్ మదర్ కేరింగ్ చైల్డ్ చిత్రపటం అందరిని ఆకర్షించింది.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణరావు, నర్సింగ్ సూపర్డెంట్ కృష్ణవేణి మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## రైతులను ఆదుకుంటాం... ఎవరూ అధైర్యపడొద్దు

వ్యవసాయ సంచాలకులు గంగాధరరావు



**పెంటపాడు నవంబర్ 07( మీ వార్త ప్రతినిధి )** రైతులను ఆదుకుంటామని, ఎవరూ అధైర్యపడోద్దని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.గంగాధర రావు తెలిపారు. మండల వ్యవసాయాధికారి చీర్ల రవికుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అల్లంపురం సొసైటీలో కోత యంత్రాల యజమానులు, రైతులు, అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పారిచర్ల ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి సహాయ వ్యవసాయ సంచాలకులు గంగాదరరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని తాడేపల్లిగూడెం మండలంతోపాటు పెంటపాడు, గణపవరం మండలాల్లో మొత్తం 4979 మంది రైతులకు చెందిన 7295 ఎకరాల్లో ఎన్యుమరేషన్ ను పూర్తిచేయగా మొత్తం 5328 ఎకరాల్లో 33 శాతానికి పైగా వరి పంట నెలకొరగటంతో పలువురు రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లినట్లు గుర్తించామన్నారు. ఆయా నివేదికలను ఇప్పటికే గ్రామాల్లో ప్రదర్శించటంతోపాటు సోషల్ ఆడిట్ నిర్వహించి ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. తుఫాను గాలులకు నెలకొరిగిన వరి పంటను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎకరానికి రూ 2500 చొప్పున తీసుకుని యంత్రాల సహాయంతో కోసి రైతులకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకురావాలని వరి కోత యంత్రాల నిర్వాహకులను సూచించారు.ఈ సమావేశంలో రావిపాడు సొసైటీ చైర్మన్ మునగాల శివ కేశవ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, క్రాప్ కటింగ్ మిషన్ల నిర్వహకులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాలు వేడుకలు



**చింతలపూడి: నవంబర్07.( మీ వార్త విలేకరి)**జాతీయ భావం ఉట్టిపడేలా వందేమాతర గీతాలాపన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయ రచన జరిగి 150 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు స్థానిక బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల హెచ్ఎం నేతృత్వంలో 200 మీటర్ల పొడవైన జెండాతో500 మంది విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జాతీయ ఉట్టిపడేలా వందేమాతరం గీతాలాపన చేసి వందేమాతర గీత రచయిత బకించంద్ర చటర్జీ అమర్ రహే అంటూ నినదించారు.

## మొందా తుపాన్ భాదితులకు నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం,నవంబర్ 8 మీవార్త ప్రతినిధి:-**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం తొత్తరముడి గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన మత్స్యకార మరియు చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ .ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ముందుచూపుతో తుఫాన్ వల్ల పెద్ద నష్టం జరగకుండా నిలువరించగలిగాం." అలాగే ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని ఆయన పేర్కొన్నారు. "కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల అండగా ఉంటుంది!" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు మిగిలిపోతే వారికి త్వరలోనే న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పల్లోటిస్కూలు-పెడన లో ఘనంగా కొనియాడబడిన ప్రతిష్టాత్మకమైన వందేమాతర గేయం



**(పెడన మీ వార్త విలేఖరి నవంబర్ 7)** మన జాతీయ గేయం వందేమాతరం 150 వసంతాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పల్లోటిపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఫాథర్ జాల యాకోబు పాఠశాల డీన్ శ్రీ రాజీవ్ , ఉపాద్యాయినీ-ఉపాద్యాయులు,ఎన్. సి. సి. విద్యార్థినీ-విద్యార్థులతో కలసి వందేమాతరం గేయాన్ని చక్కగా ఆలపించినారు.తదుపరి స్వాతంత్ర్యం పొందుకోవడంలో వందేమాతరం విశిష్టతను-వైభవమును పాథర్ జాల యాకోబు అర్దవంతంగా వివరించినారు.

# స్వాతంత్ర్య పోరాటంలో తారకమంత్రం "వందేమాతరం".

**ఆ వందేమాతరం గీతానికి నేటికి "150 ఏళ్ళు"**

**స్వాతంత్ర్య మంత్రంగా మారిన "వందేమాతరం"**



వందేమాతరం జాతీయ గీతం యొక్క 150వ జయంతిని 2025 నవంబర్ 7 నుండి ఒక సంవత్సరం పాటు జరుపుకోవాలని నిర్ణయిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం. ఇదే సంకల్పాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ కూడా గత నెల 'మన్ కీ బాత్'లో పునరుద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో పాటు సమాజంలోని ఇతర సంస్థలు కూడా వందేమాతరం యొక్క150వ జయంతిని జరుపుకుంటున్నాయి.దేశభక్తితో కూడిన సాంస్కృతిక విలువలను సమాజానికి తీసుకువెళ్లడానికి జరుగుతున్న ఈ ప్రయత్నం ప్రశంసనీయం.జూన్ 23, 1757న బెంగాల్‌లోని ప్లాసీ మైదానంలో నవాబ్ సిరాజ్-ఉద్-దౌలా మరియు లార్డ్ క్లైవ్‌ల మధ్య జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారి చేతిలో భారత్ ఓటమి చవిచూసింది. ఆ విధంగా భారతదేశంలో స్వాతంత్ర్య సూర్యుడు అస్తమించాడు.ఈ పరాజయం అనంతరం, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలు కూడా బ్రిటిష్ వారి వశమైపోయాయి. మనం వారికి బానిసలమైపోయాం. రష్యాకు చెందిన ప్రసిద్ధ తత్వవేత్త టాల్‌స్టాయ్ మన స్థితిని వర్ణిస్తూ, "ఒక వ్యాపార సంస్థ కేవలం 30 వేల మందిని తమలో కలుపుకోవడం ద్వారా, 20 కోట్ల జనాభా ఉన్న దేశాన్ని బానిసగా మార్చివేసింది" అని పేర్కొన్నాడు. పరాధీనంగా ఉన్న దేశ దుస్థితిని చూసి, భారతమాతను ఆ బానిసత్వం నుండి విముక్తి చేయాలనే ఆకాంక్ష సమాజంలో ఉవ్వెత్తున ఎగసింది. సమాజంలోని వివిధ వర్గాలలో స్వాతంత్ర్య శంఖారావం ప్రారంభమైంది. కాళీమాత భక్తులు మరియు గురు గోరఖ్‌నాథ్ సంప్రదాయానికి చెందిన సాధువులు ఊరూరా పర్యటిస్తూ "అలఖ్ నిరంజన్" అనే నినాదంతో ప్రజలలో స్వాతంత్ర్య చైతన్యాన్ని మేల్కొలిపారు. సంతాల్ తెగలో జన్మించిన సిద్ధూ-కానూ అనబడే ఇద్దరు అన్నదమ్ములు 1885లో 10 వేల మంది సంతాల్ ప్రజలతో కలిసి "అపనీ భూమి అప్నాయేంగే అపనీ సర్కార్ బనాయేంగే"(మా భూమిని మేము తీసుకుంటాము,మా ప్రభుత్వాన్ని మేము ఏర్పాటు చేసుకుంటాము) అని నినదించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1857లో ఒక వ్యవస్థీకృత సాయుధ ఉద్యమం కూడా ప్రారంభమైంది.ఆరోజుల్లో సమాజంలో ప్రజ్వలించిన దేశభక్తి వాతావరణంలో, జూన్ 27, 1838న ఒక మహానుభావుడు జన్మించాడు,ఆయనే బంకించంద్ర చటోపాధ్యాయ. కుశాగ్రబుద్ధి కలిగిన బంకిమ్ బాబుకు దేవనాగరి, బెంగాలీ మరియు ఆంగ్ల భాషలలో గొప్ప పాండిత్యం ఉండేది. ఆయన జెస్సోర్ (ప్రస్తుతం బంగ్లాదేశ్) లో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేసారు.ఆయన ఆంగ్లేయుల అకృత్యాలు మరియు హింసలను చూసి,సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని సంకల్పించి, అనేక వ్యాసాలు,నవలలు రచించారు. దేశప్రజలపై బ్రిటిష్ వారు చేస్తున్న దారుణాలు, భారతీయులను వారు పెడుతున్న ఇబ్బందులను సమాజం దృష్టికి తీసుకురావడానికి ఆయన ఎన్నో వ్యాసాలు, నవలలు రచించారు. వీటిలో శ్రీకృష్ణ చరిత్ర, దుర్గేష్ నందిని,రాజసింహ,చంద్రశేఖర్ వంటి కావ్యాలు ప్రఖ్యాతి గాంచాయి. ఆయన తన రచనలన్నింటి ద్వారా బ్రిటిష్ పరిపాలనలోని అన్యాయాలను సమాజం కళ్ళముందుకు తీసుకురావాలని ఎంతో కృషి చేసారు. ఆ నవలల్లో, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సన్యాసుల తిరుగుబాటు నేపథ్యంగా ప్రసిద్ధి చెందిన రచన "ఆనందమఠం" ఒకటి. ఈ నవలలోనే జాతీయ గీతం వందేమాతరం ఆవిర్భవించింది. భారతమాతను ప్రస్తుతిస్తూ సన్యాసులు పాడుకునే ఆనందమఠ్ నవలలో వర్ణించబడిన కథ, ప్రత్యేకించి ఈ గీతం కేంద్రంగా చేసుకున్న తిరుగుబాటు సంఘటనలు ముర్షిదాబాద్ మరియు నదియా జిల్లాల పరిధిలోని లాలా గోలా ప్రాంతంలో జరిగాయి. 1875 నవంబర్ 7న భారతీయ కాలగణన ప్రకారం, కార్తీక మాసం శుక్ల పక్ష నవమి నాడు వందేమాతరం గీతం రచింపబడింది. ఆరోజు అక్షయ నవమి కావడం వల్ల జగద్ధాత్రి పూజ కూడా జరుపుకుంటారు.1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం లో,గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఇది మల్హార్ రాగంలో స్వరపరచబడింది. 1896 తర్వాత, కాంగ్రెస్ సమావేశాలలో వందేమాతరం పాడడం ఒక సంప్రదాయంగా మారింది.బెంగాల్ నుండి ఉద్భవించిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని విభజించడానికి, అక్టోబర్ 16, 1905న ఆంగ్లేయులు వంగ-భంగ (బెంగాల్ విభజన) పథకాన్ని అమలు చేశారు. బెంగాల్ ప్రభావాన్ని తగ్గించడం, బెంగాలీ విప్లవకారుల ప్రభావాన్ని తగ్గించడం మరియు హిందూ-ముస్లింల మధ్య విభజన సృష్టించడం ఈ వంగ-భంగ పథకం యొక్క ఉద్దేశాలు.విభజనకు ముందే, దూరదృష్టి గల నాయకులు ఆగస్టు 7, 1905న కలకత్తా టౌన్ హాల్‌లో ఒక సభను ఏర్పాటు చేసారు. ఆ సభకు హాజరైన ప్రతి ఒక్క వ్యక్తి ఒక్క "వందేమాతరం" అనే పదాలను మాత్రమే నినదించారు. అక్టోబర్ 16న నిర్వహించిన జాతీయ బ్లాక్ డే సందర్భంగా, ఆనంద్ మోహన్ బసు మరియు సురేంద్ర నాథ్ బెనర్జీ నాయకత్వంలో, కలకత్తాలోని సెంట్రల్ మైదాన్‌లో 50,000 మంది ప్రజలు 3.5 కిలోమీటర్ల మేర వందేమాతరం అని నినదిస్తూ, చెప్పులు లేకుండా నడిచారు. మన్మథ్ నాథ్ మిశ్రా నాయకత్వంలో "వందేమాతరం సంప్రదాయం" ఏర్పడింది. ఆంగ్లేయులు విధించిన శిక్షకు నిరసనగా, ఒక యువకుడు 500 సార్లు వందేమాతరం అని వ్రాసాడు. విప్లవకారులు కొరడా దెబ్బలు తింటూ కూడా వందేమాతరం అని పలికారు. ఇలాంటి ఎన్నో సంఘటనల కారణంగా ఆంగ్లేయులు వందేమాతరం నినాదంపైనే నిషేధం విధించారు.అప్పట్లో వందేమాతరం కేవలం దేశప్రజలకి మాత్రమే కాకుండా, విదేశాలలో ఉంటూనే స్వాతంత్ర్య సాధన సంకల్పంతో పనిచేసే విప్లవకారులకు కూడా మంత్రంగా మారింది. ఏప్రిల్ 14, 1906న అస్సాంలో బిహు ఉత్సవంలో వేలాది మంది తమ ఛాతీపై వందేమాతరం బ్యాడ్జ్ ధరించి వచ్చారు. డిసెంబర్ 22, 1908న లండన్‌లోని ఇండియా హౌస్‌లో గురు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా వందేమాతరం ఆలపించబడింది. ఆగస్టు 22, 1907న, స్టట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సామ్యవాదుల సదస్సులో, మేడమ్ కామా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కెనడా-అమెరికాలో ఉన్న విప్లవకారులు కలుసుకున్నప్పుడు ఇతర సంబోధనలు కాకుండా వందేమాతరం అని మాత్రమే పలకడం ప్రారంభించారు. సోదరి నివేదిత రూపొందించిన జెండాపై వందేమాతరం ముద్రించబడింది. 'వందేమాతరం' వార్తాపత్రికను ప్రచురించినందుకు మహర్షి అరబిందోను ఆంగ్లేయులు శిక్షించారు. మహాకవి సుబ్రమణ్య భారతి తమిళ భాషలోకి, మహాత్మా గాంధీ గుజరాతీలోకి వందేమాతర గీతాన్ని అనువదించగా, తెలుగు, కన్నడ, మలయాళం మరియు ఉర్దూ వంటి ఇతర భాషలకు కూడా ఈ గీతం అనువదించబడింది.నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ పాఠశాల తనిఖీకి వచ్చిన ఆంగ్ల ఇన్‌స్పెక్టర్‌కు సంఘ్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ వందేమాతరంతో స్వాగతం పలికారు. ఈ కారణాలన్నింటి వల్ల వందేమాతరం స్వాతంత్ర్య పిపాసులకు మంత్రంగా మారింది.స్వాతంత్ర్యంతో పాటు, వందేమాతరం కూడా స్వదేశీ మంత్రంగా మారింది. వంగ-భంగ ప్రకటన రోజున జాతీయ బ్లాక్ డే సందర్భంగా, రవీంద్రనాథ్ ఠాగూర్ రాఖీలు కట్టి స్వదేశీ సంకల్పం చేయించారు. ఆ రోజు "విదేశీ వస్తుబహిష్కరణకు మరియు స్వదేశీ వినియోగానికి" ప్రతిజ్ఞ చేసారు. విదేశీ వస్తువులను దహనం చేసే సమయంలో "ఓం వందేమాతరం రాష్ట్రాయ స్వాహా" అనే మంత్రాన్ని ఉచ్చరించారు. ఒక్క రోజులో స్వదేశీ ప్రచారం కోసం ప్రజల నుంచి 70,000 రూపాయలు విరాళంగా వచ్చింది. స్వదేశీ సంకల్పం తీసుకునే సమయంలో, మహిళలు పెళ్లి సమయంలో మగ్గంపై నేసిన బెంగాలీ చీర మరియు చేతికి గాజుతో చేసిన గాజులు కాకుండా, శంఖంతో చేసిన స్వదేశీ గాజులనే ధరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆంగ్లేయులు తయారు చేసిన వస్తువులకు వ్యతిరేకంగా భారతదేశంలో స్వదేశీ కంపెనీలు పుట్టుకురావడం ప్రారంభించాయి ఉదాహరణకు, తూత్తుకుడి (తమిళనాడు) లో ఉన్నటువంటి స్వదేశీ నావిగేషన్ వంటి అనేక కంపెనీలు ఆ కాలంలో జన్మించాయి. లోకమాన్య తిలక్ వందేమాతరం మరియు స్వదేశీకి మూల స్థంభంగా నిలిచారు. వీర సావర్కర్ వందేమాతరం అంటూ విదేశీ వస్తువులను కాల్చడం ద్వారా హెూలీ దహనాన్ని గుర్తుచేసారు. లాలా లజపత్ రాయ్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వందేమాతరం అని నినదిస్తూ వారి లాఠీ దెబ్బలను భరించారు.దానితో వందేమాతరం గీతం ఆనందమఠం నుండి వెలువడి,దేశం మొత్తానికి స్వాతంత్ర్యకాంక్షతో పాటు స్వదేశీ మంత్రంగా మారింది.ఆంగ్లేయుల కుట్రలు కూడా ఒక్కొక్కటే వెలుగుచూడడం మొదలైంది.దేశభక్తులకు ప్రేరణగా నిలిచిన ఈ మంత్రంలో కొందరికి విగ్రహారాధన కనిపించడం మొదలైంది. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో, అప్పటి అధ్యక్షుడు మహ్మద్ అలీ,ఇస్లాంలో విగ్రహారాధన మరియు సంగీతం ఆమోదయోగ్యం కాదని చెప్తూ వందేమాతరం గానాన్ని వ్యతిరేకించారు.అయితే, బద్రుద్దీన్ తయ్యబ్, మహ్మద్ రహీమతుల్లా సయాని, నవాబ్ సయ్యద్ మహ్మద్ బహదూర్, డాక్టర్ ఎం.ఎ. అన్సారీ వంటి ముస్లిం అధ్యక్షులు ఎప్పుడూ వందేమాతరాన్ని వ్యతిరేకించలేదు.1915 నుండి నిరంతరం వందేమాతరాన్ని ఆలపిస్తూ వచ్చిన గొప్ప దేశభక్తుడైన విష్ణు దిగంబర్ పలుస్కర్, ఇది ఏ ఒక్క వ్యక్తి యొక్క స్వంత వేదిక కాదు, కాంగ్రెస్ వేదిక అని చెప్పి, వందేమాతరాన్ని సంపూర్ణంగా ఆలపించారు. ఈ వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ నాయకత్వం కొంచెం వెనక్కి తగ్గిందిబీ పూర్తి వందేమాతరం స్థానంలో మొదటి రెండు చరణాలు మాత్రమే ఆలపించడం ప్రారంభించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వందేమాతర గీతంలో రెండు చరణాలు మాత్రమే పాడాలని, అంతేకాకుండా అవసరమైతే దానికి బదులుగా మరోక గీతాన్ని కూడా జాతీయగీతంగా పాడవచ్చు అని ఒక లేఖ ద్వారా తెలియజేశారు. ఆగస్టు 15, 1947న, శ్రీమతి సుచేతా కృపలాని వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ప్రసిద్ధ సంగీతకారుడు ఓంకారనాథ్ ఠాకూర్ ,సర్దార్ పటేల్ కోరిక మేరకు ఆల్ ఇండియా రేడియోలో పూర్తి వందేమాతరాన్ని ఆలపించారు.అప్పటి అధిష్టానం వివిధ రకాల హాస్యాస్పదమైన వాదనలు చేసి, వందేమాతరం స్థానంలో జనగణమనకు జాతీయ గీతం స్థానాన్ని ఇచ్చింది. దీని గురించి రాజర్షి పురుషోత్తం దాస్ టాండన్, "జాతీయగీతంగా "వందేమాతరాన్ని" తిరస్కరించిన కాంగ్రెస్‌ను నేను ఊహించను కూడా లేను". అని పేర్కొన్నారు. దేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జనవరి 24, 1950న వందేమాతరం మరియు జనగణమన రెండింటికీ జాతీయగీతం గౌరవాన్ని ఇచ్చి ధన్యులయ్యారు. సమావేశం ముగింపులో అందరూ వందేమాతరం అని పలుకుతూ పరస్పరం అభినందించుకున్నారు.అక్టోబర్ 31, 2025న జరిగిన ఏక్తా పరేడ్‌లో, వివిధ వాయిద్యాల ద్వారా వందేమాతరం యొక్క సంగీత ప్రదర్శనలో ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరకడం కూడా మన చూసాం.సామ్రాజ్యవాదులు మన దేశంలో నాటిన విభజన బీజాల వలలో దార్శనికత లేని మన అప్పటి నాయకత్వం చిక్కుకున్నది.అవి నేడు వేర్పాటువాద వృక్షాలుగా మన ముందు నిలబడి ఉన్నాయి. 1947లో జరిగిన భారతదేశ విభజన భయనక వాతావరణాన్ని కూడా మనం చూశాం. అలా జరగకుండా ఉండాలంటే, మనం సాంస్కృతిక ఐక్యత ఆధారంగా ఏకం కావాల్సిన అవసరం ఉంది. అటువంటి సాంస్కృతిక ఐక్యతకు ప్రతిరూపం వందేమాతర గీతం.వందేమాతరం యొక్క 150వ జయంతి ఈ సంకల్పాన్ని నెరవేర్చడంలో సహాయపడుతుంది. నవంబర్ 7వ తేదీ యావద్భారతదేశం మొత్తం ఆనందం, ఉత్సాహం మరియు శ్రద్ధాభక్తులతో జాతీయ గీతం అయిన పూర్తి వందేమాతరాన్ని పాడుదాం.పూర్తి గీతాన్ని ప్రతి ఒక్కరం నేర్చుకుందాం..

"వందేమాతరం - భారత్ మాతా కీ జయ్"

డాక్టర్ ముళ్ళపూడి రేణుక
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్
తణుకు నియోజకవర్గం

## టిడిపి ఇన్చార్జి గొల్లపల్లి అమూల్య ను కలిసిన టీడీపీ బిసి సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్

**రాజోలు, నవంబర్ 7 (మీ వార్త ప్రతినిధి):** నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య ను రాష్ట్ర టీడీపీ బిసి సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ శుక్రవారం తాటిపాక లోని టిడిపి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను అమూల్య వివరించారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని శ్రీనివాస్ ఆమెకు హామీ ఇచ్చారు.. నియోజవర్గంలో ప్రతీ కార్యకర్తను కలుపుకుని పార్టీను ముందుకు తీసుకెళ్లాలని అలాగే కార్యకర్తకు అండగా ఉండాలంటూ ఆయన ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన తను ముందుం టానని పార్టీను బలోపేతం దిశగా తను పనిచేస్తానని గొల్లపల్లి అమూల్య శ్రీనివాస్ కి వివరించారు..



# నేడు కాపవరంలో భారతీయ బౌద్ధ వారసత్వ సాంస్కృతిక మహోత్సవం

**కోరుకొండ నవంబర్ 7 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామ సమీపంలో ఉన్న పాండవులు కొండగా పిలవబడే కొండపై భారతీయ బౌద్ధ వారసత్వ సంస్కృతిక మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజారత్న అశోక్ అంబేద్కర్ ( నేషనల్ ప్రెసిడెంట్ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ముంబై మహారాష్ట్ర బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముని మనవడు పాల్గొంటారని, కాపవరం (కోరుకొండ) బౌద్ధ మహోత్సవ కమిటీ అధ్యక్షులు చిలకపాటి సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ, శనివారం ఉదయం జరిగే ఈ మహోత్సవ కార్యక్రమం తొలుతగా ఉపాసక, ఎం మల్లయ్య రాజు( భారతీయ బౌద్ధ మహాసభ విశాఖపట్నం) ఆధ్వర్యంలో 130 మీటర్ల పంచశీల పతాక ర్యాలీ పూజ్య భంతేజీలచే ప్రారంభించబడునని, అలాగే ఉపాసన ధారా సుబ్బరాజు, బత్తుల జాగృత్ కుమార్, సమతా సైనిక దళ్( ఆంధ్రప్రదేశ్ అండ్ యానం) చే కాపవరం నుండి బౌద్ధ స్తూపం మహా చైతన్యం వరకు కవాతు జరుగుతుందన్నారు. 9 గంటలకు పంచశీల పతాకావిష్కరణను ఉపాసక డాక్టర్ కె రామ్ స్వరూప్ జవహర్ ( స్నేహ హాస్పిటల్ అధినేత కాకినాడ )చే ఆవిష్కరిస్తారని అన్నారు. ప్రపంచ మేధావి ప్రపంచంలో జ్ఞానుల్లో మొదటి స్థానాన్ని సంపాదించిన డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో వ్యధలు, ఎన్నో





అసమానతలు, సమాజంలో చూసి వాటన్నింటికీ ఒక రాజ్యాంగమే కాదని, అన్ని మతాలు గూర్చి అధ్యయనం చేసి, భారత సమాజాన్ని ఐక్యతగా ఎలా ఉంచాలి, అన్న విషయాలను దృష్టిలో పెట్టుకుని మన భారతదేశానికి బౌద్ధ మతమే మంచి మార్గమని ఆయన నమ్మి 5 లక్షల మందితో బౌద్ధంలోకి రావడం బౌద్ధ మతాన్ని గడప గడపకు పరిచయం చేయడం ఆ రోజుల్లో చేశారన్నారు. తదనంతరం ఆయన అనుచర గణం లక్షలు కోట్ల మంది బౌద్ధిజాన్ని భారతదేశంలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. బౌద్ధ మహోత్సవ కమిటీ కన్వీనర్ మద్రి బాబ్జి గ్రామంలో మాట్లాడుతూ, ముందుగా బూరుగుపూడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కొలమాలలు వేసి నివాళులర్పించి, అక్కడ నుండి ర్యాలీగా కాపవరం చేరుకుని జంక్షన్ నుండి 130 మీటర్ల బౌద్ధ మత జెండాను ర్యాలీగా తీసుకువచ్చి కొండపై ఎగురవేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ రాష్ట్రాల నుండే కాకుండా దేశ విదేశాల నుండి కూడా పలువురు బౌద్ధులు హాజరవుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి బౌద్ధ భారత్ గా తయారవ్వాలని, ప్రతి మనిషి ప్రతిజీవి, స్వేచ్ఛగా జీవించే అవకాశం బౌద్ధ చార ప్రకారం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా బౌద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరికీ, ప్రతి జీవికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం కలిగేలా రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమానికి తండోపతండాలుగా ప్రజలు హాజరుకావాలని వచ్చిన వారికి ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూరుపూడి మాజీ ఎంపీటీసీ పిట్టా కృష్ణ, కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీను, బౌద్ధ మహోత్సవ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బారుకుల రత్నం, కార్యదర్శి పెయ్యల పావన్ ప్రసాద్,డి ఎం శేఖర్, కాశీ నవీన్, రవి,కొల్లాటి అబ్బులు, గొంతి కేశవ, రవికాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, మంచాల బాలాజీ,సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

# నవంబరు17 న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపు**

**పాయకరావుపేట, నవంబరు. మీ వార్త ప్రతినిధి. 7 :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం చోడవరం నూకాంబిక కళ్యాణ మండపంలో జరిగిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ మున్నంగి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ మాట్లాడుతూ... రాజ్యాంగం వల్లనే గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారని,



అది జీర్ణించుకోలేకనే ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి అనకాపల్లి, విశాఖ జిల్లాల నుండి ఢిల్లీకి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ ఇంఛార్జి తత్తరమూడి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లిబాబు, జిల్లా ఇంఛార్జి పోసుపల్లి వెంకట్రావు, కొల్లి చిన్న అప్పారావు, ఎంఈఎఫ్ అధ్యక్షులు నీటిపల్లి ముత్యాలరావు, ఖండేలా వెంకట్రావు, మోర్తా శ్రీనివాసరావు, కాకినాడ కనకేశ్వరరావు, గంపల చినరాజు, రవణమ్మ, మంజూర్ దీపక్, రాజశేఖర్, మంజేటి రాజు, మారేడుగుడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గీతం కీలక పాత్ర పోషించింది





**ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం నవంబర్ 07 ( మీ వార్త ప్రతినిధి )** భారత స్వరాజ్య సమరాన్ని విజయ పథంలో నడిపి స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలో వందేమాతరం గీతం కీలక పాత్ర పోషించిందని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు.బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన చరిత్రాత్మక మైలురాయిని గుర్తుచేసుకుంటు శుక్రవారం ఏపీ నిట్ లోని పరిపాలనా భవనం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం స్వాతంత్ర్య సమర శంఖ నినాదమై బ్రిటిష్ వారి గుండెలవిసేలా ప్రతిధ్వనించిందని కొనియాడారు. వందేమాతరం గీతాన్ని ఆలపించడం ద్వారా దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలు గుర్తుకొస్తాయని చెప్పారు. వందేమాతరం అంటే దేశభక్తికి, ధైర్యానికి ప్రతీకా అని ప్రశంసించారు. వందేమాతరం గీతం కోట్లాదిమంది భారతీయుల హృదయాల్లో దేశభక్తిని నింపిందని వివరించారు. ముందుగా వందేమాతరం గీతాన్ని బోధన, బోధన సిబ్బంది ఆలపించారు. భారత ప్రభుత్వం నిర్వహించిన దేశ ప్రధాని మోదీ ప్రత్యక్ష ప్రసారాన్ని టీవీలో తిలకించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులందరు వందేమాతరం గీతాన్ని అలపించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆచార్యులు రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ శారదా ప్రసన్న మాలిక్ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ ఎన్.జయరామ్, అసోసియేట్ డీన్లు డాక్టర్ శీనివాసన్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ రాముడు, డాక్టర్ తేజావతు రమేష్, పలువురు ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు స్వామివార్ల దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆవాస మండపం ప్రారంభం

**(బాపట్ల మీ వార్త విలేఖరి నవంబర్ 7)** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ రామన్నపేట గ్రామంలో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో నాయన పల్లి గ్రామస్తులు అయినటువంటి కీర్తిశేషులు బండారు వెంకటేశ్వరరావు ధర్మపత్ని శారదాంబ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ బండారు రవికుమార్ గారు ధర్మపత్ని బాల సరస్వతి మనవడు రోహిత్ కుమార్ మనవరాలు డాక్టర్ దీప్తి గార్లు శివాలయం ఎదురుగా ఆవాస మండపం షెడ్డు నూతనంగా ఏర్పాటు చేసినరూ.తదుపరి ఆలయ వేద పండితులచే శివపార్వతులుకు ప్రత్యేక పూజలు అనంతరం వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదములు ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సేనాధిపతులు, ఆలయ కమిటీ వారు మరియు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు...



## కోటి సంతకాల సేకరణ పత్రాలను చిక్కాల, గెడ్డమూరికి అందజేసిన పెదరామభద్రపురం నాయకులు



**పాయకరావుపేట, నవంబరు. మీ వార్త ప్రతినిధి.7 :** మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పెదరామభద్రపురం గ్రామ నాయకులు కోటి సంతకాల సేకరణ చేసిన పత్రాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకులు చిక్కాల రామారావు, పాయకరావుపేట మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి త్రిపర్ణ శ్రీను, సర్పంచ్ గంపల మార్త సత్య నారాయణ, ఎంపిటిసి గారా వెంకట లక్ష్మి చక్రవర్తి, వైసిపి మండల కార్యదర్శి తెరపల్లి చంటిబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడపాటి గోవిందు, తుంపల గోవిందు, తుంపల నాగేశ్వరావు, కర్రి బాబూరావు, మార్తి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందే మాతరం 150 సంవత్సరాల వేడుక



**అయినవిల్లి, నవంబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** వందే మాతరం' 150 సంవత్సరాల వేడుకను నేదునూరు రావి ఫౌండేషన్ వద్ద వివేకానంద కేంద్రం, అమలాపురం కార్యస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.రావి ఫౌండేషన్, నేదునూరులో జరిగిన ఈ కార్యక్రమంలో రావి ఫౌండేషన్ వద్ద ప్రతి ఆదివారం జరిగే సంస్కార వర్గ తరగతులకు హాజరయ్యే 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బకించంద్ర చటోపాధ్యాయచే రచించబడిన పూర్తి వందేమాతరంను రవీంద్రనాథ్ ఠాగోర్ సమకూర్చిన బాణిలో విద్యార్థులు సామూహికంగా ఆలపించారు.వివేకానంద కేంద్ర గోదావరి విభాగ్ సంఘటక్ గండికోట శ్రీనివాస్ 'వందే మాతరం' గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్రపై ప్రసంగించారు ఈ కార్యక్రమం లో రావి ఫౌండేషన్ సెక్రటరీ మరియు వివేకానంద కేంద్ర, అమలాపురం సహ సంయోజక్ పాలగుమ్మి వెంకట కృష్ణ, కార్యకర్తలు, రావి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ వూటుకూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

**కొండా జగదీష్ అనారోగ్య సహాయం**



**(ఆంధ్రప్రదేశ్ మీ వార్త విలేఖరి నవంబర్ 7)** ఈ రోజు బండారులంక దేవాంగ సంక్షేమ సంఘం వారు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం పిలుపు మేరకు జగ్గన్నపేట వాస్తవ్యులు కొండా జగదీష్ గారు అనారోగ్య విషయాన్నీ తెలుసుకొని రు 28232 అనగా ఇరవై ఎనిమిది వేల రెండువందల ముప్పై రెండు రూపాయలు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ వూటుకూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ద్వారా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బండారులంక దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ బల్ల వెంకటేశ్వర రావు గారు,రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘము చేనేత విభాగం అధ్యక్షులు శ్రీ పిచ్చుక శ్యామ్ గారు, చింతపట్ల గంగ సత్యనారాయణ గారు జగ్గన్న పేట దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ మెహర్ గారు ఇతర పెద్దలు పాల్గొని జగదీష్ ని పరామర్శించారు.

## శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శివుడు పార్వతి దేవి ముఖ ద్వారం నిర్మాణము చేసిన దాతలు

**(చీరాల మీ వార్త విలేఖరి నవంబర్ 7)** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలోనీ శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శివుడు పార్వతి దేవి ముఖ ద్వారం నిర్మాణము చేసిన దాతలు మాజీ జెడ్పిటిసి మరియు దేవాంగ పెద్దలు శ్రీ పసుమర్తి వెంకట సుబ్బారావు ధర్మపత్ని కీ శే కోటేశ్వరమ్మ గార్ల పెద్ద కుమారుడు శ్రీ పసుమర్తి మల్లికార్జునరావు ధర్మపత్ని బాల వెంకట పద్మ కుమారి చే ప్రారంభం చేసిన పిదప ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పెద్ద ప్రసాదములు చెల్లించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సేనాధిపతులు , ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారు పాల్గొనడం జరిగినది





# ప్రేమ అంటే సంకెళ్లు కావు.. గాయమైన మనసును..


ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నటనకు రష్మిక మందన్నాకు జాతీయ అవార్డు రావాల్సిందే! నిన్నటివరకు ఇది అల్లు అరవింద్ మాట.. కానీ, ఈ సినిమా చూశాక చాలామందిదీ ఇదే మాట! రష్మికకు అవార్డు ఇచ్చి తీరాల్సిందే.. అంత అద్భుతంగా నటించింది అని కొనియాడుతున్నారు. రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన మూవీ ది గర్ల్‌ఫ్రెండ్. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు (నవంబర్ 7న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా ఓ లవ్ లెటర్ రాసింది. అమ్మాయిలందరికీ దాన్ని అంకితమిచ్చింది. అందులో ఏముందంటే.. స్త్రీగా ఎదుగుతున్న అమ్మాయిలందరికీ నా ప్రేమలేఖ.. 'నీకేం తెలుసు?' అన్న ప్రశ్న ఎదుర్కొనే ప్రతి అమ్మాయి 'తనకేం కావాలో బాగా తెలుసు' అనే స్థాయికి చేరుకుంటుంది. ఈ జర్నీ చిన్నదేమీ కాదు.

**ప్రేమ అంటే బంధీ అవడం కాదు**

నువ్వు ఎంతోదూరం వచ్చావ్.. ఇప్పటికైనా నిన్ను నువ్వు ప్రేమించు, నిన్ను చూసి నువ్వు గర్వపడు. ఇలాంటి అమ్మాయిలకు అండగా నిలబడిన అబ్బాయిలు.. మీ ప్రేమ వల్లే తాను ఇంత ధైర్యంగా నిలబడగలిగింది. ప్రేమలో ఎవరూ మాట్లాడని విషయాల గురించి ఈ సినిమా చర్చిస్తుంది. ప్రేమ అంటే హద్దులు గీసుకుని బంధీ అవడం కాదు, స్వేచ్ఛగా జీవించడం.. ఎన్ని గాయాలైనా సరే.. మనసును తేలిక చేసుకుని ధైర్యంగా ముందుకు సాగడం.

**మిమ్మల్ని మీరు ప్రేమించండి**

నా ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాను. ఈ సినిమా మీ మనసును తాకుతుందని, మీ బలాన్ని మీకు గుర్తు చేస్తుందని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీరు ప్రేమిస్తారని అనుకుంటున్నాను. అదే గనక నిజమైతే నా ఆశయం నెరవేరినట్లే! నిశ్శబ్ధాన్ని చీల్చుకుని ధృడసంకల్పంతో ముందడుగు వేసేవారికి.. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించే వారికోసమే నా ఈ ప్రేమలేఖ అని ట్వీట్ చేసింది. ఈ లవ్ లెటర్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.




# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క

## 'కథనార్' నుంచి ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ భామ అనుష్క శెట్టి మలయాళం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కథనార్ ఈ సినిమాకు రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్నాడు. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం రాబోతుండగా.. ఈ చిత్రంలో జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే నేడు అనుష్క శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం అనుష్క ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ చిత్రంలో అనుష్కా నీలా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది.




# 'ది ఫ్యామిలీ మ్యాన్-3' యాక్షన్ ట్రైలర్ విడుదల

'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు చాలామంది అభిమానులు ఉన్నారు. తొలి సిరీస్ 2019లో విడుదల కాగా.. రెండో సీజన్ 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, మూడో సీజన్ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-3 ట్రైలర్ విడుదల చేశారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మనోజ్ బాజ్‌పాయ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు జోడీగా ప్రియమణి నటించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగులో కూడా విడుదల కానుంది.

# 'ఓజీ' దర్శకుడితో సచిన్ టెండూల్కర్



పవన్ కళ్యాణ్‌తో ఓజీ తెరకెక్కించి బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు దర్శకుడు సుజిత్. ప్రస్తుతం ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. అయితే సుజిత్ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరూ కలిసి ఒక యాడ్ కోసం పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ యాడ్‌లో సచిన్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. సుజిత్ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. సుజిత్ ప్రస్తుతం నానితో ఒక సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడు. ఈ చిత్రం బ్లడీ రోమియో అనే టైటిల్‌తో రాబోతున్నట్లు సమాచారం. నాని సరసన పూజా హెగ్డే నటించనున్నట్లు తెలుస్తోంది.



# అన్నా.. హీరోయిన్ సైజ్ తెలీదు, కానీ మాకైతే రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో..

చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎన్నో సినిమాలు, సీరియల్స్ చేసిన రోహన్ ౛90'%ం% వెబ్ సిరీస్‌తో ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చాడు. తన టాలెంట్‌కు ఫిదా అయిన దర్శకనిర్మాతలు రోహన్ కోసం మంచి పాత్రలు ఆఫర్ చేస్తున్నారు. అలా వెబ్ సిరీస్‌లు, సినిమాలతో ఫుల్ బిజీ అయ్యాడు రోహన్ రాయ్. అతడు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం ద గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో. తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన ఈ మూవీ నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథపై నమ్మకంతో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ వేశారు. సినిమా చూసినవాళ్లంతా కూడా బాగుందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దీంతో మూవీ హిట్టు కొట్టేసినట్లేనని చిత్రయూనిట్ ఫిక్సయిపోయింది. ఈ క్రమంలో నటుడు రోహన్ కల్ట్ బొమ్మ ఇచ్చామని తొడ కొట్టి మరీ చెప్పాడు. విజయ్ దేవరకొండ అన్నా.. నా సైజ్ ఎస్.. హీరోయిన్ సైజ్ తెలీదు. మా మొత్తం టీమ్‌కు రౌడీ షర్ట్స్ రెడీగా పెట్టుకో.. మేమందరం నీ దగ్గరికి వస్తున్నాం అని స్పీచ్ ఇచ్చాడు.

నీ అభిమానిని: విజయ్ దేవరకొండ

ఇది హీరో విజయ్ దేవరకొండ కంటపడింది. రోహన్.. నీకేది కావాలంటే అది తీసుకో.. ౛90'%ం%: ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ చూసినప్పటి నుంచి నీకు అభిమానిగా మారిపోయాను. త్వరలోనే కలుద్దాం. ప్రీవెడ్డింగ్ షో మూవీ సక్సెస్ అయినందుకు టీమ్ మొత్తాన్ని అభినందిస్తున్నా అంటూ ట్వీట్ చేశాడు. ఇటీవల తెలుగు యూట్యూబర్ మౌళి హీరోగా నటించిన లిటిల్ హార్ట్స్ కూడా ఘన విజయం సాధించింది. ఆ సమయంలో హీరో విజయ్.. వారిని అభినందిస్తూ రౌడీ షర్ట్స్ బహుమతిగా ఇచ్చాడు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512